సమస్త ప్రక్షాళనం

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్



ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 142, ఎడిటర్ : జె. భాస్కర్, శనివారం 20-06-2026 పేజీలు : 12 వెల : 2/-


## ప్రభుత్వ స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డు..



తెలంగాణ విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. విద్య ప్రక్షాళన చేసి, ప్రతి పేదవాడి గుండె తట్టాలనే విద్యాశాఖను తన వద్దే పెట్టుకున్నట్లు సీఎం తెలిపారు. విద్యాశాఖను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మీరు (బీఆర్ఎస్) పాల్పడ్డ ఆరాచకంతో తెలంగాణకు పదేళ్ల నష్టం జరిగిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ తయారు చేసి ప్రక్షాళన చేపట్టామన్నారు. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డు పెట్టే రోజు వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని సీఎం అన్నారు.

- తెలంగాణ విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారన్న సీఎం
- విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని స్పష్టీకరణ
- గవర్నర్‌తో కలిసి విద్యార్థులకు యంగ్ ఇండియా కిట్లు పంపిణీ చేసిన సీఎం

తెలంగాణలో విద్యా, క్రీడా రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ప్రతిష్ఠాత్మక 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం (జూన్ 19) హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు.

తెలంగాణలో విద్యా, క్రీడా రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ప్రతిష్ఠాత్మక 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం

మిగతా 2లో



## నీట్ రీ-ఎగ్జామ్‌కు లైన్ క్లియర్

- ఆ పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు
- నీట్ రీ ఎగ్జామ్ నిలిపివేయాలని పిటిషన్
- తిరస్కరించిన సుప్రీంకోర్టు
- పిటిషన్లను అత్యవసరంగా విచారించలేమని స్పష్టం



2లో

### అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో

## కొత్త ట్విస్ట్..

- సిమ్యులేటర్ డేటాతో కొత్త అంశాలను బయటపెట్టిన పైలట్లు!
- ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై పైలట్ల సమాఖ్య సంచలన ఆరోపణలు
- పైలట్ ఆత్మహత్య వాదన అబద్ధం.. భారీ విద్యుత్ వైఫల్యమే కారణమని వెల్లడి
- సిమ్యులేటర్ పరీక్షల్లో ప్రభుత్వ నివేదికలోని సాంకేతిక అంశాలు అసాధ్యమని నిరూపణ
- నిపుణులను పక్కనపెట్టి నిజాలు దాస్తున్నారని దర్యాప్తు సంస్థలపై తీవ్ర విమర్శలు
- తుది నివేదికను ఆపాలని, పూర్తిస్థాయిలో పునఃపరిశీలన చేయాలని డిమాండ్



2లో

## మైనర్లు డ్రైవింగ్ చేస్తూ దొరికితే స్కూల్ పేర్లు బయటపెడతాం : విద్యాసంస్థలకు సజ్జనార్ హెచ్చరిక



- స్కూల్ యాజమాన్యాలతో అవేర్‌నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసిన సజ్జనార్
- డ్రగ్స్ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని సూచన
- డ్రగ్స్, ర్యాష్ డ్రైవింగ్‌పై విద్యా సంస్థలు దృష్టి సారించాలని వెల్లడి
- మైనర్ల డ్రైవింగ్‌పై సీపీ సజ్జనార్

2లో

### ట్రంప్ మాట బేఖాతరు.. లెబనాన్‌పై

## ఇజ్రాయెల్ భీకర దాడులు



- వైమానిక దాడుల్లో దాదాపు 16 మంది మృతి
- ఇటీవలే అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం
- ఒప్పందం ప్రకారం లెబనాన్‌పైనా సైనిక చర్యలు ఆపాలి
- అమెరికా హెచ్చరికలను బేఖాతరు చేసిన నెతన్యాహు
- తాజా ఘర్షణలతో శాంతి ప్రయత్నాలకు గండిపడే అవకాశం

2లో

### మధ్యలోకి వస్తే ఖబడ్దార్.. మళ్లీ వెంటబడి ఓడిస్తాం:

## మంత్రి శ్రీధర్ బాబుకు కవిత మాస్ వార్నింగ్

- సింగరేణి బాయిబాట కార్యక్రమంలో పాల్గొన్న కవిత
- కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసా
- కార్మికులను కలవకుండా పోలీసులు ఆంక్షలు పెడుతున్నారని మండిపాటు

2లో





2లో

## అమెరికా- ఇరాన్ చర్చలు వాయిదా

### - 60 రోజుల ప్రక్రియ ప్రారంభం

- త్వరలోనే చర్చల కొత్త తేదీని ఖరారు
- గురువారం నుంచి మొదలైన తుది ఒప్పందం కోసం నిర్దేశించిన 60రోజుల సమయం

## రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా నవ భారత నిర్మాణం జరగాల్సి ఉంది: మహేశ్ గౌడ్



2లో

- రాహుల్ జన్మదినం సందర్భంగా గాంధీ భవన్ లో కేక్ కట్ చేసిన మహేశ్ గౌడ్
- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే రాహుల్ లక్ష్యమని వెల్లడి
- కార్పొరేట్ పెత్తందారుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తోందని విమర్శ



## సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు.. అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు షాక్

- ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు
- 22న వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశం
- తొక్కిసలాట కేసులో A11 నిందితుడిగా ఉన్న బన్నీ
- ఈ ఘటనలో మొత్తం 23 మందిపై ఛార్జ్‌షీట్

2లో

## 24 వరకు తెలంగాణలో వడగాల్పులు.. ఆ వెంటనే భారీ వర్షాలు కురిసే అవకాశం!

- ఎల్ నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది దేశవ్యాప్తంగా ఆలస్యమైన వర్షాల రాక
- మొత్తం 741 జిల్లాలలో 400కి పైగా జిల్లాల్లో నమోదైన వర్షపాత లోటు
- జూన్ 24 వరకు ఉత్తరప్రదేశ్, విదర్భ, తెలంగాణలో కొనసాగనున్న వడగాల్పుల తీవ్రత

2లో



# ప్రభుత్వ స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డు

(జూన్ 19) హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు చెందిన సుమారు 15 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు చదువుకునే సంస్థల స్వభావాన్ని బట్టి వారి అవసరాలకు అనుగుణంగా కిట్లను రూపొందించారు. గురుకుల విద్యార్థులకు 22 రకాల వస్తువులు, హాస్టల్ విద్యార్థులకు 10 రకాల వస్తువులు, డే స్కాలర్లకు 7 రకాల విద్యా సామగ్రిని అందించనున్నారు.దఅదే వేదికపై రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన రూ.50.73 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు గవర్నర్ ఎస్.పీ. శుక్లాతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రూ.36.65 కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియంల నిర్మాణం, స్టేడియాల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. షాద్‌నగర్‌లో రూ.10 కోట్లతో మినీ స్టేడియం, సంగారెడ్డిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం ఆధునీకరణ, నారాయణపేట, వనపర్తి, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో పలు క్రీడా మౌలిక వసతుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.అలాగే రూ.14.08 కోట్ల వ్యయంతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియాల్లో బాలబాలికల కోసం ప్రత్యేక క్రీడా అకాడమీలను ప్రారంభించారు. ఫిఫా-ఏఐఎఫ్ఎఫ్ తెలంగాణ టాలెంట్ అకాడమీ, అథ్లెటిక్స్ అకాడమీ, హాకీ అకాడమీ, ఫుట్‌బాల్ అకాడమీ, హ్యాండ్‌బాల్ అకాడమీలు అందుబాటులోకి వచ్చాయి. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి సదుపాయాలు కల్పించడమే కాకుండా, గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్య, క్రీడలు రెండింటినీ సమానంగా ప్రోత్సహిస్తూ తెలంగాణను దేశంలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు ముఖ్యమంత్రి.

# నీట్ రీ-ఎగ్జామ్‌కు లైన్ క్లియర్

వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ రీ ఎగ్జామ్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ఈ పరీక్షను నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. జూన్ 21న జరగబోయే రీ ఎగ్జామ్ యథాతథంగా కొనసాగుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇటీవల పరీక్ష నిలిపివేయాలంటూ కొందరు విద్యార్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అందుకు నిరాకరించింది. పిటిషన్లను అత్యవసరంగా విచారణ జరపాలంటూ అభ్యర్థుల తరఫు న్యాయవాది కోరగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసం దాన్ని తోసిపుచ్చింది. నీట్‌కు సంబంధించిన అన్నీ పిటిషన్లు జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం ముందుకు వెళ్లాయని వీటిని కూడా ఆ ధర్మాసనమే విచారిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు వేసిన పిటిషన్లలో అత్యవసర పరిస్థితి లేదని ఆయన తేల్చిచెప్పారు. పేపర్ లీకేజీ, అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌లో సమస్యలు ఉన్నాయన్న పిటిషన్లను ఈ మేరకు సుప్రీంకోర్టు కొట్టివేసింది
విద్యార్థులు, నీట్-యూజీ అభ్యర్థులు దాఖలు చేసిన ఒక ప్రత్యేక పిటిషన్‌పై తక్షణమే విచారణ చేపట్టాలని న్యాయవాది అదీల్ అహ్మద్ కోరారు. అభ్యర్థుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని జూన్ 21న పరీక్ష నిర్వహించే సాధ్యాసాధ్యాలను పునఃపరిశీలించాలని ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. “మానసిక క్షోభ, తీవ్ర ఆందోళన, పరీక్ష రద్దు కావడం వల్ల తలెత్తిన అనిశ్చితి, తగినంత సన్నద్ధత సమయం లేకపోవడం, పరీక్ష సమగ్రతపై అనుమానాలు, ఇతర పరీక్షలతో తేదీలు ఒకేలా ఉండటం, నిర్వహణాపరమైన ఇబ్బందులు, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు వంటి అంశాల నేపథ్యంలో ఈ విజ్ఞప్తులు వస్తున్నాయి.“ అని పిటిషన్‌లో పేర్కొన్నారు.

**రీ ఎగ్జామ్ నిర్వహించాలన్న నిర్ణయాన్ని ఎవరూ సవాలు చేయలేదు : పిటిషనర్**

అయితే, రీ ఎగ్జామ్ నిర్వహించాలన్న నిర్ణయాన్ని ఎవరూ సవాలు చేయలేదని, అభ్యర్థులకు తగినంత సన్నద్ధత సమయం ఇవ్వకుండా రీ ఎగ్జామ్ తేదీని ఏకపక్షంగా, అసమంజసంగా నిర్ణయించారని మాత్రమే పిటిషన్‌లో పేర్కొన్నారని న్యాయవాది తెలిపారు. “రీ ఎగ్జామ్‌కు సంబంధించిన వాతావరణం, ప్రశ్నపత్రం లీక్ అయ్యిందన్న ఆరోపణలు, లీక్ అయినట్లు చెబుతున్న ప్రశ్నపత్రాలు, సోషల్ మీడియాలో వదంతులు, విస్తృతమైన తప్పుడు సమాచారం వంటి వాటితో నిండిపోయింది. దీనివల్ల అధికారులు పదేపదే స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరీక్షా ప్రక్రియ రద్దు, తదనంతర వివాదాల కారణంగా చీజుజు అభ్యర్థులు తీవ్ర మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొందరు అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్న వార్తలు కూడా వచ్చాయని బహిరంగ నివేదికలు వెల్లడించాయి.“ అని పిటిషన్ పేర్కొంది. బాధిత అభ్యర్థులందరికీ పరీక్షకు సిద్ధమయ్యేందుకు తగినంత సమయం కల్పించిన తర్వాతే నిర్వహించాలని కోరారు. ‘రీ-చీజుజు-ఖ+ 2026‘ పరీక్షను వాయిదా వేసి కొత్త తేదీని ఖరారు చేయాలని అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

**జూన్ 21న రీ-ఎగ్జామ్**

దేశవ్యాప్తంగా వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3న నీట్-యూజీ 2026 పరీక్ష నిర్వహించారు. అయితే ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 12న ఎన్‌టీఏ ఆ పరీక్షను రద్దు చేసింది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే రీ-ఎగ్జామ్‌ను జూన్ 21న నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షకు సిద్ధమవుతున్న లక్షలాది మంది విద్యార్థులు చివరి దశలో వదంతులను పట్టించుకోకుండా, తమ సన్నద్ధతపై విశ్వాసం ఉంచి పరీక్షకు హాజరుకావాలని ఎన్‌టీఏ మరోసారి చెప్పింది.

# ట్రంప్ మాట బేఖాతరు.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

ఇరాన్-అమెరికా మధ్య తాజాగా కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన గంటల్లోనే మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. లెబనాన్ దక్షిణ ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 16 మంది మరణించినట్లు అక్కడి ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. దీంతో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ ఆందోళనకరంగా మారింది. దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై గురువారం రాత్రి నుంచి దాడులు కొనసాగుతున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. మరోవైపు హెజ్బొల్లా కూడా ఆ ప్రాంతంలో తీవ్ర ఘర్షణ జరుగుతోందని తెలిపింది. ఈ పరిణామం ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన తాజా ఒప్పందానికి సవాల్‌గా మారింది. ఆ ఒప్పందం ప్రకారం లెబనాన్‌తో సహా అన్ని ప్రాంతాల్లో సైనిక చర్యలు వెంటనే నిలిపివేయాలి. అలాగే లెబనాన్ సార్వభౌమాధికారాన్ని గౌరవించాల్సి ఉంటుంది. అయితే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాత్రం వెనక్కి తగ్గేది లేదనే సంకేతాలు ఇచ్చారు. హెజ్బొల్‌లా నుంచి ముప్పు పూర్తిగా తొలగే వరకు లెబనాన్‌లో సైనిక చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. మరోవైపు ఇరాన్-అమెరికా ప్రతినిధుల మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన తదుపరి చర్చలు కూడా వాయిదా పడ్డాయి. శాశ్వత శాంతి ఒప్పందంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ. వాన్స్.. స్విట్జర్లాండ్ పర్యటనను వాయిదా వేసుకున్నారు. అధికారికంగా సాంకేతిక కారణాలే కారణమని వైట్‌హౌస్ తెలిపింది. కానీ, లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతుండటంతో ఇరాన్ తన ప్రతినిధి బృందాన్ని పంపడంలో జాప్యం చేస్తోందన్న వార్తలు వెలువడ్డాయి. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశారు. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుతాయన్న ఆశలు వ్యక్తమయ్యాయి. కానీ లెబనాన్‌లో తాజా దాడులతో ఆ ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. ఒప్పందం తర్వాత మాట్లాడిన వాన్స్.. ఇజ్రాయెల్‌కు పరోక్ష హెచ్చరిక కూడా చేశారు. ప్రస్తుతం ప్రపంచంలో ఇజ్రాయెల్ పట్ల అత్యంత సానుకూలంగా వ్యవహరిస్తున్న నాయకుడు ట్రంప్ మాత్రమేనని వ్యాఖ్యానించారు. ఇప్పటికే యుద్ధంతో అల్లకల్లోలంగా మారిన పశ్చిమాసియాలో పరిస్థితులు ఏ దిశగా వెళ్తాయన్న దానిపై ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. లెబనాన్‌లో హింస ఆగకపోతే ఇరాన్-అమెరికా శాంతి ప్రయత్నాలకు గండిపడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మైనర్లు డ్రైవింగ్ చేస్తూ దొరికితే స్కూల్ పేర్లు బయటపెడతాం : విద్యాసంస్థలకు సజ్జనార్ హెచ్చరిక

రాష్ట్రంలో సోమవారం నుంచి విద్యార్థులు బడి బాట పట్టారు. చిన్నారులు సంక్షేమంగా, సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే స్కూల్ బస్సులు, ఆటోల ఫిట్‌నెస్ పరీక్షలూ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మైనర్లు డ్రైవింగ్ చేయడం, డ్రగ్స్ వినియోగించడం వంటి అంశాల పట్ల విద్యాసంస్థలను హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు నగరంలోని పలు స్కూల్ యాజమాన్యాలతో కలిసి పలు కీలక విషయాలపై ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఆ పరిస్థితి తీసుకురావద్దు : మైనర్లు డ్రైవింగ్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ మేరకు నగరంలోని విద్యాసంస్థల యాజమన్యాలకు రవీంద్రభారతిలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థుల భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ర్యాష్ డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్‌పై విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. డ్రైవింగ్ చేస్తూ పట్టుబడే మైనర్ల స్కూళ్ల పేర్లను ప్రస్తావించే పరిస్థితి తీసుకురావొద్దంటూ హెచ్చరించారు.
పాఠశాలలు డీ మెరిట్ విధానాన్ని పాటించాలి : మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడే విద్యార్థుల వివరాలను నేరుగా సంబంధిత పాఠశాలలకు పంపుతామని, వారి ప్రగతి పత్రాల్లో నెగెటివ్ మార్కింగ్ ఇచ్చేలా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కొందరు స్కూల్ బస్సు డ్రైవర్లు డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడుతున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులుండే బస్సులకు డ్రైవర్లుగా ఉంటున్న వారి విషయంలో యాజమాన్యాలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులకూ కౌన్సెలింగ్ ఇవ్వాలి : పాఠశాలల వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రతి స్కూల్ విధిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు, ట్రాఫిక్ మార్షల్స్ లేదా వాలంటీర్ల వ్యవస్థను తీసుకురావాలని యాజమాన్యాలకు సీపీ సజ్జనార్ సూచించారు. ఇక ప్రతిరోజూ స్కూల్ అసెంబ్లీలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్, డిజిటల్ అడిక్షన్, డ్రగ్స్ అనర్థాలపై ఉపాధ్యాయులు విధిగా అవగాహన కల్పించాలన్నారు. పేరెంట్-టీచర్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రులకూ సామాజిక సమస్యల పట్ల అవగాహన కల్పంచాలన్నారు.
కోప్టా చట్టం అమలు చేస్తున్నాం : అలాగే పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు విక్రయించకుండా కోప్టా చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని, ఎక్కడైనా అమ్మకాలు జరిగితే వెంటనే అడ్డుకునేలా యాజమాన్యాలు కూడా బాధ్యత తీసుకోవాలని సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ, జీహెచ్ఎంసీ కమిషనర్, రవాణా శాఖ కమిషనర్, పాఠశాలల యాజమాన్యాలు హాజరయ్యాయి. మంచి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత పాఠశాలల యాజమాన్యాలపై ఉంది. మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు సహించేది లేదు. పాఠశాలకు పిల్లలను తీసుకొచ్చే డ్రైవర్లపైనా స్కూల్ యాజమాన్యాలు దృష్టిపెట్టాలి. పిల్లల భద్రతను గాలికి వదిలేయొద్దు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో డ్రైవర్లు దొరికితే విద్యాసంస్థల పేర్లు బయట పెట్టాల్సి వస్తుంది.

**డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ స్కూల్ ఆటో డ్రైవర్ :** విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు మెహదీపట్నం ప్రాంతంలో స్కూల్ బస్సులు, స్కూల్ ఆటోలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో విద్యార్థులను తరలిస్తున్న ఓ స్కూల్ ఆటో డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, స్కూల్ యాజమాన్యాలు, డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ రుక్మిణి హెచ్చరించారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో కొత్త ట్విస్ట్..

గత ఏడాది జూన్ 12న అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ 171 ప్రమాదంపై కొత్త వివాదం రాజుకుంది. ఈ దుర్ఘటన పైలట్ ఆత్మహత్య వల్లే జరిగిందన్న అధికారిక వాదనను ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ (ఎఫ్ఐపీ) తీవ్రంగా సవాల్ చేసింది. ఇది ఆత్మహత్య కాదని, విమానంలో తలెత్తిన భారీ విద్యుత్ వైఫల్యం వల్లే ప్రమాదం జరిగిందని, అందుకు తమ వద్ద తిరుగులేని సాంకేతిక ఆధారాలున్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎఫ్ఐపీ అధ్యక్షుడు కెప్టెన్ సి.ఎస్. రంధావా మీడియా సమావేశంలో సంచలన విషయాలు వెల్లడించారు.దప్రభుత్వ దర్యాప్తు సంస్థల మధ్యంతర నివేదిక ప్రకారం... ఓ పైలట్ ఉద్దేశపూర్వకంగా ఇంధన సరఫరాను నిలిపివేయడంతో విమానం కూలిపోయిందని పేర్కొన్నారు. ఇంధన సరఫరా నిలిచిన కేవలం 4 సెకన్లలోనే విమానంలోని అత్యవసర విద్యుత్ వ్యవస్థ అయిన ‘రామ్ ఎయిర్ టర్బైన్‘ (ఆర్ఏటీ) యాక్టివేట్ అయిందని నివేదిక తెలిపింది. అయితే, ఈ వాదనను ఎఫ్ఐపీ పూర్తిగా తోసిపుచ్చింది. ప్రమాద సమయంలోని బరువు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తాము నిర్వహించిన సిమ్యులేటర్ పరీక్షల్లో భిన్నమైన ఫలితాలు వచ్చాయని రంధావా తెలిపారు.
“మా సిమ్యులేటర్ పరీక్షల ప్రకారం పైలట్లు ఇంధన సరఫరాను మాన్యువల్‌గా నిలిపివేస్తే, బ్యాకప్ టర్బైన్ పనిచేయడానికి కనీసం 18 సెకన్ల సమయం పడుతుంది. కానీ, అధికారిక నివేదికలో చెప్పినట్లు కేవలం 4 సెకన్లలోనే అది యాక్టివేట్ కావడం భౌతికంగా, సాంకేతికంగా అసాధ్యం“ అని ఆయన వివరించారు. విమానంలో ఒక్కసారిగా భారీ విద్యుత్ వైఫల్యం సంభవించడం వల్లే బ్యాకప్ టర్బైన్ అంత వేగంగా పనిచేయడం మొదలుపెట్టిందని, ఆ తర్వాతే ఇంజిన్ స్విచ్‌లు ట్రిప్ అయ్యాయని ఎఫ్ఐపీ వాదిస్తోంది. ఈ వాదనకు బలం చేకూరుస్తూ మరిన్ని ఆధారాలను ఎఫ్ఐపీ తెరపైకి తీసుకువచ్చింది. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక ప్రయాణికుడు, విమానం కిందకు పడిపోవడానికి ముందు క్యాబిన్‌లోని లైట్లు మిణుకుమిణుకుమన్నాయని చెప్పిన విషయాన్ని గుర్తుచేసింది. ఇది విద్యుత్ వైఫల్యం వాదనకు సరిగ్గా సరిపోతుందని పేర్కొంది. అంతేకాకుండా ప్రమాదానికి గురైన విమానంలో గతంలోనూ పలుమార్లు విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తినట్లు రికార్డులు ఉన్నాయని సమాఖ్య తెలిపింది. దర్యాప్తు తీరుపై కూడా ఎఫ్ఐపీ తీవ్ర ఆరోపణలు చేసింది. భారత్‌లో అత్యుత్తమ బోయింగ్ 787 నిపుణుడిగా పేరున్న కెప్టెన్ ఆర్.ఎస్. సంధును ఉద్దేశపూర్వకంగానే దర్యాప్తు పరీక్షల నుంచి తప్పించారని రంధావా ఆరోపించారు. “ఆయనకున్న పరిజ్ఞానంతో ‘పైలట్ సూసైడ్‘ థియరీ తప్పని తేలిపోతుంది. అందుకే ఆయన్ను పక్కనపెట్టారు. చనిపోయిన పైలట్లు తమను తాము సమర్థించుకోలేరు కాబట్టి, వారిపై నిందలు వేయడం సులభం. కానీ, విమానంలోని యాంత్రిక లేదా సాఫ్ట్‌వేర్ లోపాన్ని అంగీకరించడం ఇష్టం లేకే ఈ కుట్ర చేస్తున్నారు“ అని రంధావా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమ సిమ్యులేటర్ డేటాను, పరిశోధన ఫలితాలను బోయింగ్ సంస్థకు, ప్రభుత్వ ఏవియేషన్ అధికారులకు సమర్పించినట్లు ఎఫ్ఐపీ ధ్రువీకరించింది. టర్బైన్ యాక్టివేషన్ సమయంపై ఉన్న సాంకేతిక వైరుధ్యాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపే వరకు ప్రమాద తుది నివేదిక ప్రచురణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసింది. పారదర్శక దర్యాప్తు కోసం కెప్టెన్ సంధును వెంటనే విచారణ బృందంలో తిరిగి చేర్చుకోవాలని కోరింది. ఎఫ్ఐపీ చేసిన ఈ ఆరోపణలతో విమాన ప్రమాద దర్యాప్తు మరోసారి కీలక మలుపు తీసుకుంది.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు.. అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు షాక్

టాలీవుడ్ స్టార్ హీరో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు ఊహించని షాక్ ఇచ్చింది. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి ఈ నెల 22న (సోమవారం) వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ సమన్లు జారీ చేసింది. ఈ కేసులో అల్లు అర్జున్‌ను 11వ నిందితుడిగా (ఏ11) పోలీసులు చేర్చిన నేపథ్యంలో కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది.
2024 డిసెంబర్ 4న ‘పుష్ప 2‘ సినిమా బెనిఫిట్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద భారీగా అభిమానులు గుమిగూడటంతో తొక్కిసలాట జరిగింది.
ఈ దురదృష్టకర ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన చిక్కడపల్లి పోలీసులు, విచారణ జరిపి మొత్తం 23 మందిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ ఛార్జ్‌షీట్‌లో సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని ఏ1 నుంచి ఏ10 వరకు నిందితులుగా పేర్కొన్న పోలీసులు, అల్లు అర్జున్‌ను ఏ11గా చేర్చారు. తాజాగా ఈ కేసులో సంబంధం ఉన్న 19 మంది నిందితులకు కోర్టు సమన్లు పంపింది. ఇందులో భాగంగానే అల్లు అర్జున్‌కు కూడా నోటీసులు అందాయి.

# మద్యలోకి వస్తే ఖబడ్దార్.. మళ్లీ వెంటబడి ఓడిస్తాం: మంత్రి శ్రీధర్ బాబుకు కవిత మాస్ వార్నింగ్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన సింగరేణి ‘బాయిబాట’ కార్యక్రమం తీవ్ర రాజకీయ వేడిని రగిల్చింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. “కార్మికులకు, మాకు మధ్య రావాలని చూస్తే ఖబడ్దార్. గతంలో చేసిన తప్పులకే నిన్ను వెంటబడి ఓడించాం. మళ్లీ అదే పునరావృతమైతే వచ్చే ఎన్నికల్లోనూ నిన్ను వెంటాడి మరీ ఓడిస్తాం“ అంటూ మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె మాస్ వార్నింగ్ ఇచ్చారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు అండర్‌గ్రౌండ్ మైన్‌లోకి దిగి కార్మికులతో ముఖాముఖి మాట్లాడారు. నల్లబొగ్గు బావుల్లో కార్మికులు పడుతున్న కష్టాలను, ప్రాణసంకట పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక కార్మికుడు తను అనుభవిస్తున్న ఇబ్బందులను వివరిస్తుండగా కవిత తీవ్ర చలనానికి లోనై మైన్ లోపలే కంటతడి పెట్టారు. కార్మికులకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసానిచ్చారు. అనంతరం బొగ్గు గని వద్ద నిర్వహించిన భారీ గేట్ మీటింగ్‌లో కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర తెలంగాణకు ఆర్థిక వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థకు ప్రస్తుత ప్రభుత్వమే పెద్ద విద్రోహిగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి దాదాపు రూ. 50 వేల కోట్ల బకాయిలు పెట్టడం వల్లే సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అధికారులకు ప్రొడక్షన్ టార్గెట్లు పెంచడంపై ఉన్న శ్రద్ధ... కార్మికులకు కనీస సౌకర్యాలు, ఆధునిక పనిముట్లు కల్పించడంపై లేదని మండిపడ్డారు.

# రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా నవ భారత నిర్మాణం జరగాల్సి ఉంది: మహేశ్ గౌడ్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నాంపల్లిలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం ‘గాంధీ భవన్’లో వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భారీ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ... దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, సమాన అవకాశాలు కల్పించడమే రాహుల్ గాంధీ ప్రధాన రాజకీయ లక్ష్యమని అన్నారు. “దేశంలో నిరుద్యోగం, నిత్యావసరాల ధరల పెరుగుదల వంటి కీలక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా వివిధ ఉద్యోగ నియామక పరీక్షల్లో తరచూ జరుగుతున్న పేపర్ లీకేజీల వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. యువతకు సరైన ఉపాధి అవకాశాలు దక్కాలంటే కేంద్ర ప్రభుత్వ విధానాల్లో స్పష్టమైన మార్పు రావాలి“ అని చెప్పారు. రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, యువత సాధికారతతో కూడిన నవ భారత నిర్మాణం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కేవలం కొద్దిమంది కార్పొరేట్ పెత్తందారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగుల హక్కుల రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడుతుందని స్పష్టం చేశారు. దేశ ప్రజలకు మరింత సేవలందించేందుకు రాహుల్ గాంధీకి భగవంతుడు దీర్ఘాయుష్షును, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# అమెరికా- ఇరాన్ చర్చలు వాయిదా

ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందంలోని సాంకేతిక అంశాలపై చర్చించేందుకు స్విట్జర్లాండ్ వెళ్లాల్సిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన పర్యటనను వాయిదా వేశారు. ఏర్పాట్లకు సంబంధించిన సమస్యల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన 14 అంశాల అవగాహన ఒప్పందం (ఎంఓయూ) అమలుకు సంబంధించిన సాంకేతిక అంశాలను ఖరారు చేయడమే లక్ష్యంగా శుక్రవారం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఈ చర్చలు జరగాల్సి ఉంది. అయితే ప్రయాణంపై వాన్స్ సందేహాలు వ్యక్తం చేయడంతో సమావేశం తేదీ ఇంకా ఖరారు కాలేదని ఇరాన్ ప్రతినిధులు తెలిపారు.
శ్వేతసౌధం ప్రతినిధి మాట్లాడుతూ, “ఉపాధ్యక్షుడు ఇప్పటికే చెప్పినట్లుగా సాంకేతిక చర్చల ప్రణాళికలు ఇంకా తుది రూపం దాల్చలేదు. అది పూర్తి కాగానే వెంటనే అమెరికా ప్రతినిధి బృందం బయలుదేరేందుకు సిద్ధంగా ఉంది. అయితే ఇలాంటి చర్చల ఏర్పాట్లు ఎప్పుడూ సంక్లిష్టంగానే ఉంటాయి. ప్రస్తుతం ఉపాధ్యక్షుడు ఈ రాత్రి స్విట్జర్లాండ్‌కు వెళ్లడం లేదు“ అని తెలిపారు.

**60 రోజుల ప్రక్రియ ప్రారంభం..** గురువారం వైట్ హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో జేడీ వాన్స్ మాట్లాడుతూ, ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందంలోని తొలి దశ అమలుకు అమెరికా పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. అవగాహన ఒప్పందంలో పేర్కొన్న 60 రోజుల గడువు గురువారం నుంచే ప్రారంభమైందని చెప్పారు. ఈ కాలంలో ఇరుపక్షాలు అణు కార్యక్రమం, ఆంక్షల సడలింపు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై సాంకేతిక స్థాయిలో చర్చలు జరపనున్నట్లు తెలిపారు. ఇరాన్‌కు సంబంధించి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రూపొందించిన శాంతి ప్రణాళిక ఇప్పటికే అమెరికా ప్రజలకు ప్రయోజనాలు అందిస్తోందని వాన్స్ పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధి గుండా ఒక్క రోజులోనే 1.25 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా జరిగిందని, ఇది ఘర్షణ ప్రారంభమైన తర్వాత అత్యధికమని చెప్పారు. చమురు ధరలు దాదాపు యుద్ధానికి ముందు స్థాయికి చేరుకున్నాయని, అమెరికాలో గ్యాసోలిన్ ధరలు కూడా గ్యాలన్‌కు 4 డాలర్ల కంటే దిగువకు పడిపోయాయని వివరించారు.

**శాంతి ఒప్పందంతో మార్కెట్లలో ఉత్సాహం: ట్రంప్..**

ఇదే సమయంలో ‘మెడల్ ఆఫ్ హానర్‘ కార్యక్ర మంలో పాల్గొన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా శాంతి ఒప్పందంపై స్పందించారు. ఒప్ప ందం కుదిరిన తర్వాత అమెరికా స్టాక్ మార్కెట్లు చరిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరుకున్నాయని చెప్పారు. చమురు ధరలు భారీగా తగ్గుతున్నాయని, ఆర్థిక వ్యవస్థకు ఇది శుభసూచకమని అభిప్రాయపడ్డారు. అలాగే అమెరికా సాయుధ దళాల కమాండర్-ఇన్-చీఫ్‌గా వ్యవహరించడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు.

**60 రోజుల్లో కీలక అంశాలపై చర్చలు..**

కాగా, జూన్ 17న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ వర్చువల్ విధానంలో శాంతి ఒప్పందంపై సంతకాలు చేశారు. పశ్చిమ ఆసియాలో నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలకడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యంగా ఉంది. కాల్పుల విరమణను కొనసాగిస్తూ, అణు కార్యక్రమం, ఆంక్షల ఎత్తివేత, భద్రతా హామీలు, ప్రాంతీయ స్థిరత్వం వంటి అంశాలపై తుది ఒప్పందానికి చేరుకునేందుకు 60 రోజుల గడువును ఇరుపక్షాలకు కల్పించారు. ఈ నేపథ్యంలో జరగనున్న సాంకేతిక చర్చలు భవిష్యత్ ఒప్పందానికి కీలకంగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికాకు ఇరాన్ గట్టి హెచ్చరికలు చేసింది. డీల్‌కు సంబంధించిన చర్చల నేపథ్యంలో అమెరికా దాని భాగస్వాములు దురుద్దేశంతో వ్యవహరించినా ఒప్పందాన్ని ఉల్లంఘించినా, మితిమీరిన డిమాండ్లు చేసినా తమ స్పందన తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. యుద్ధంలో ఇప్పటికే గట్టి దెబ్బ తిన్నారు మళ్లీ అదే దారిలో నడిస్తే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందన్నారు.

# 24 వరకు తెలంగాణలో వడగాల్పులు.. ఆ వెంటనే భారీ వర్షాలు కురిసే అవకాశం!

తీవ్రమైన ఎండలు, వడగాల్పులతో అల్లాడిపోతున్న తెలంగాణ, పొరుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఉపశమనం కలిగించే చల్లని కబురు అందించింది. వచ్చే నాలుగైదు రోజుల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణతో పాటు ఒడిశా, ఝార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్ లోని కొన్ని ప్రాంతాలకు విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో కొంతకాలంగా పొడి వాతావరణం, తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో, రుతుపవనాల రాకతో వచ్చే వారం నుంచి వర్షాలు ఊపందుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.
ఈ ఏడాది పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన బలమైన ఎల్ నినో ప్రభావం కారణంగా నైరుతి రుతుపవనాల గమనం సాధారణం కంటే చాలా నెమ్మదిగా సాగుతోంది. దీనివల్ల దేశవ్యాప్తంగా వర్షాలు ఆలస్యం కావడమే కాకుండా, అనేక రాష్ట్రాల్లో వర్షపాత లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ఐఎండీ నివేదికల ప్రకారం దేశంలోని 741 జిల్లాల్లో 239 జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కాగా, మరో 230 జిల్లాల్లో అత్యంత తీవ్రమైన వర్షపాత లోటు ఏర్పడింది. ఈ జాప్యం ఖరీఫ్ సీజన్ సాగుపై, తాగునీటి వనరులపై తీవ్ర ప్రభావం చూపుతుండటంతో అటు వ్యవసాయ రంగం, ఇటు ప్రభుత్వ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణలో రుతుపవనాలు విస్తరిస్తాయని చెబుతున్నప్పటికీ.. జూన్ 20 నుంచి 24వ తేదీ వరకు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణతో పాటు ఉత్తరప్రదేశ్, విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల్లో కూడా ఈ ఎండల తీవ్రత కొనసాగనుంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఈ రుతుపవనాల సీజన్ మొత్తంలో దక్షిణాది రాష్ట్రాలలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తన దీర్ఘకాలిక అంచనాల్లో ఇప్పటికే స్పష్టం చేసింది.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై బీఆర్ఎస్ సమరభేరి.

### కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డా బిఆర్ఎస్ నేత వీరారెడ్డి నరేందర్ రెడ్డి.

సమస్త ప్రక్షాళనం కుత్బుల్లాపూర్ జూన్ 19: ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సాగిస్తున్న ఫీజుల దోపిడీపై బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు . తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్న ప్రైవేట్ స్కూళ్ల దందాను అరికట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. సందర్భంగా శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన గళాన్ని వినిపిస్తూ, విద్యాశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.

ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచేస్తున్నా, ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు నియంత్రణ జీవోలను యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయని, స్కూల్ ప్రాంగణాల్లోనే అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫామ్‌లను అమ్ముతూ విద్యను వ్యాపారంగా మార్చేశాయని వారు



ఆరోపించారు. ఫీజు నియంత్రణ కమిటీ అడ్రస్ లేకుండా పోయిందని, సామాన్య, మధ్యతరగతి ప్రజల రక్తాన్ని పిండుతున్న ప్రైవేట్ పాఠశాలలపై ఇటు ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రైవేట్ పాఠశాలల అరాచకాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ కొన్ని కీలక ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు ఉంచిందన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న పాఠశాలలపై విద్యాశాఖ వెంటనే టాస్క్‌ఫోర్స్ కమిటీలతో దాడులు నిర్వహించాలి. నిబంధనలను ఉల్లంఘించే స్కూళ్ల గుర్తింపును రద్దు చేయడంతో పాటు, బాధ్యులైన యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఫీజు నియంత్రణ కమిటీని తక్షణమే బలోపేతం చేసి, సామాన్యులకు భారం కాకుండా ఫీజులను క్రమబద్ధీకరించాలన్నారు.

విద్య అనేది ప్రతి బిడ్డ హక్కు అని, దానిని కార్పొరేట్ శక్తుల చేతుల్లో వ్యాపార వస్తువుగా మార్చనివ్వమని బీఆర్ఎస్ స్పష్టం చేసింది. విద్యా మాఫియా ఆటలు సాగనివ్వమని, తల్లిదండ్రుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన హెచ్చరించారు.ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మూడు కోట్ల 13 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...

సమస్త ప్రక్షలనం – గుమ్మడిదలగుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో మూడు కోట్ల 13 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం మున్సిపల్ ముఖ్య నాయకులు పాలకవర్గంతో కలిసి పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి దశల వారీగా నిధులు మంజూరు చేస్తూ..అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలకు జవాబుదారిగా పనిచేసినప్పుడే వారి మన్ననలు పొందుతామన్నరు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు..స్థానిక పరిశ్రమల ద్వారా సిఎస్ఆర్ నిధుల ద్వారా మున్సిపల్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. గుమ్మదలలో నిర్మించిన ముదిరాజ్ సంఘం నూతన భవనాన్ని



ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపిని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో చైర్మన్ నగేష్ శెట్కార్





నారాయణాఖేడ్ నియోజికవర్గం మనూర్ మండల్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నడిమి దొడ్డి లక్ష్మణ్ గారి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాధించి నారాయణాఖేడ్ నియోజికవర్గంమనూర్ మండల్ బోరంచ గ్రామానికి ఏరోళ్ల కిష్టప్ప గారి కుమారుడి వివాహ వేడుకల్లో నారాయణాఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు వారితో మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్,మాజీ సర్పంచ్ నారాయణ, జ్ఞాన్ రెడ్డి, శాంతప్ప,ఆనంద్ తదితరులు కలరువారితో మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్,సర్పంచ్ భరత్ పటేల్, ఆనంద్ తదితరులు కలరు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

సమస్త ప్రక్షాళనం :మనూర్ నారాయణాఖేడ్ నియోజకవర్గంమనూర్ మండల్ పుల్ కుర్తి గ్రామానికి చెందిన ప్రశాంత్ గారి జన్మదిన వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు పాల్గొని ప్రశాంత్ గారికి కేక్ కటింగ్ చేయించి ఆశీర్వాధించి బర్తడే శుభాకాంక్షలు తెలిపారు వారితో బాణపురం రాజు ముదిరాజ్ కౌన్సిలర్. అర్జున్ మాజీ ఎంపిటిసి. సైమన్ .సంజయ్ .మారుతీ రెడ్డి .దావీద్.దేవిదాస్. తదితరులు పాల్గొన్నారు



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### రత్నపురి అడ్మినిస్ట్రేటివ్ అధికారి రఘు

సమస్త ప్రక్షాళనం/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని రత్నపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని రత్నపురి అడ్మినిస్ట్రేటివ్ అధికారి రఘు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రత్నపురి సంస్థల ఆధ్వర్యంలో జూన్ 20 ఉదయం రత్నపురి న ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థలు ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రఘు తెలిపారు జూన్ 21 ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి రత్నంపూరి సంస్థల డైరెక్టర్ కర్నూల్ డాక్టర్ వి ఆర్ ఆర్ డాట్ల, ప్రిన్సిపల్ ఆశ ఎన్సిసి లెఫ్టినెట్ యాదగిరి అధ్యాపకులు బోధన్ ఇతర సిబ్బంది ఎన్సిసి క్యాండెట్ రత్నపురి సంస్థలకు చెందిన సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు

## ఓటర్ జాబితా నమోదు పై బిఎల్ఓ బిఎల్ఎ లకు అవగాహన సదస్సు....






సమస్త ప్రక్షాళనం/గుమ్మడిదల2026 నూతన ఓటర్ జాబితా నమోదుపై గుమ్మడిదల మున్సిపల్ మండల పరిధిలోని బీఎల్ఓ బిఎల్ఎ లకు శుక్రవారం గుమ్మడిదల జెడ్పిహెచ్స్ పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తహసిల్దార్ ఎం పరమేశం మండల విద్యాధికారి ఫౌలిన రెడ్డి పలు ఉపాధ్యాయులు హాజరయ్యారు ఈ సందర్భంగా తహసిల్దార్ ఏం పరమేష్ మాట్లాడుతూ... ఎస్ఐఆర్ కేవలం అర్హులందరి ఓట్లు నమోదు అనరుల ఓట్ల తొలగింపు ప్రక్రియ తప్పులు లేకుండా ఓటర్ జాబితా తయారీ రక్షయంగా ఈనెల 25వ తేదీ నుండి వచ్చే నెల జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వస్తారని కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు వచ్చిన అధికారులకు సహకరించాలని సూచించారు పిలవగానే వచ్చిన బిఎల్ఓ బిఎల్ఎ లతో పాటు పలువురు ఉపాధ్యాయులు అదరికీ ప్రత్యేకంగాహొ ధన్యవాదాలు తెలియజేశారు మున్సిపల్ కమిషనర్ దశరథ్ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు రామచంద్రా రెడ్డిహొప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు ధర్నా...

### కార్మికులకు 26,000 కనీస వేతనం చెల్లించాలని డిమాండ్...

### జిల్లా ఉపాధ్యక్షుడు బి నాగేశ్వరరావు,ఎండల కార్యదర్శి, కే రవీందర్ చారి...






సమస్త ప్రక్షలనం – గుమ్మడిదలమున్సిపల్ కార్మికులకు నెలకు 26 వేల కనీస వేతనం చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కె రవీందర్ చారి డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కనీస వేతనం 26,వెలు చెల్లించాలని నినాదాలు చేశారు. మున్సిపల్ చట్టం ప్రకారం పెంచి వేతనాలు చెల్లించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కె రవీందర్ చారి హెచ్చరించారు. ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు కుటుంబ పోషణకు సరిపోవడం లేదని, పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కనీసం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సిఐటియు నాయకులు, కార్మికులు కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్మికుల సమస్యలపై వెంటనే స్పందించి వేతన సవరణకు చర్యలు తీసుకోవాలని మెమోరండంలో కోరారు. ధర్నాలో సిఐటియు మండల నాయకులు, మున్సిపల్ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి...

**కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలి...**

**మున్సిపల్ కార్మికుల సమస్యలు**

**పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం...**

**జxుఖ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా**

**2రోజులు రిలే దీక్షలు...**

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సాయిలు .**







సమస్త ప్రక్షాళనం :సత్య మేవ జయతే నారాయణ ఖేడ్ సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మున్సిపల్ వర్కర్స్ , ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారానికి కనీస వేతనం 26వేల వేతనాలు, కాంట్రాక్ట్ కార్మికుల పర్మనెంట్ చేయాలని రెండవ రోజు రీలే దీక్షలు పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ గారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చి నిమ్మరసం తాగి దీక్షలు విరమించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సాయిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని రెండో పిఆర్సి అమలు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26,000 వేతనం ఇవ్వాలని కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మున్సిపల్ పరిధిలో పనిచేసే కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పని ప్రదేశాల్లో జరిగితే సమత బీమా అమలు చేయాలి కార్మికుడు చనిపోతే మట్టి ఖర్చులు 30000 ఇవ్వాలి పట్టణ విస్తీర్ణంకు అనుకూలంగా కార్మికుల సంఖ్య పెంచాలి ప్రస్తుతం ఇతర మున్సిపాలిటీలో డ్రైవర్లకు 19500 వేతనం చెల్లిస్తున్నారు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కూడా అదే వేతనం ఇవ్వాలి మహిళా కార్మికులకు ప్రతినెల ఐదు రోజుల సెలవులు ఇవ్వాలి మరియు ప్రతి కార్మికులకు ఆదివారం పండగ సమయంలో సెలవులు కేటాయించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము మున్సిపల్ కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని లేని ఎడలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కమిషనర్ మేడం గారు మా పరిధిలో పరిష్కారం చేయవలసిన సమస్యల్ని పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా కార్యదర్శి ఎన్ రమేష్ మున్సిపల్ యూనియన్ కార్మిక సిబ్బంది శ్రీనివాస్ శ్రీనివాస్ గౌడ్ కుమార్ రవి శ్రావణ్ సురేష్ దిలీప్ అంబయ్య రమేష్ దాస్ మదన్ కృష్ణ ప్రవీణ్ ఏసు రాజు ప్రవీణ్ బాలప్ప చంద్రకళ శకుంతల సాయమ్మ సిద్ధమ్మ బేబీ సునీత తదితరులు పాల్గొన్నారు






# డ్రగ్స్ పై ప్రతిజ్ఞ

మాదక ద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టడానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వాటిని నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వామ్యం చేసింది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా విద్యార్థినీ విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సలహాదారు కె. కేశవరావు తో పాటు ప్రజాప్రతినిధుల సమక్షంలో ఎల్ బీ స్టేడియం వేదికగా గవర్నర్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.నేను మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంతో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను" విద్యార్థులంతా ప్రతిజ్ఞ చేశారు.

# నాటి మధుర స్మృతులు-నేటితో

మనం చిన్నప్పుడు గ్రామానికి నడిచి గాని బస్సు లో గాని వెళుతూ ఉంటే ప్రతి గ్రామంలో పెద్ద పెద్ద చింత చింత చెట్లు మర్రిచెట్లు కనబడేవి.ఆ మర్రి చెట్ల కింద మేకల మందులు, గొర్రెల మందలు, ఆవుల మందులు కనపడుతూ ఉండేది.అవి నెమరు వేస్తూ ఉంటే చూడడానికి చాలా రమణీయంగా ఉండేవి. అందరూ గోమాత గోమాత ఆడమే కానీ ఒకరి దగ్గర ఒక ఆవులేదు, తీరిక అంతకన్నా లేదు కానీ గోమాత అనే పిలవడంలో ప్రేమ వోలకబోయడమే. వాస్తవికతకు దూరం. గ్రామాల్లో తిరుగుతూ ఉంటే ఎన్నో రకాల పక్షులు పశువుల మందలు, గొర్రెల మందలు,మేకలమందలు శివారుపై ముగ్గులా కనపడేది కానీ నేడు ఎక్కడచూసినా పెగ్గులే కనపడుతున్నాయి.

నాడు అన్ని మనుషులు చేయడం ద్వారా మాత్రమే సాకారం అయ్యే ది. యాంత్రికరణ పుణ్యమా అని మనుషులకు శ్రమ తగ్గి దాని రుచితగ్గి విలువ తగ్గి వ్యాధులు మాత్రమే పెరుగుతూ ఉన్నాయి.

నాటి కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలు నేటి కుటుంబాలు గుమ్మడి కుటుంబాలు కింద పడితే పలిగిపోతాయి. భార్యాభర్తల అనుబంధాలు నేడు అంత చిక్కని సంబంధాలుగా కనబడతాయి.

తమ్ముడు చదువు కోసం అన్న కష్టపడడం అన్న చదువు కోసం తమ్ముడు కష్టపడడం కోడలు అల్లుళ్ల చదువుల కోసం మేనమామలు శ్రమించడం వంటివి గమనించేవాళ్ళం. నేటి మేనమామలకు అంత సమయం లేదు తిన్నారా ఉన్నారా అని అడగడానికి కూడా వీలుపడదు.

ఆ రోజుల్లో నడిచి చుట్టాలింటికి వెళ్లి అలసిపోయి కాళ్లు కడుక్కుని వాళ్ళు ఇచ్చే ఆహారం తిని పడుకొని ఒకటి,రెండు మూడు రోజులు ఉండి వాళ్ళ పొలాలపై లేదా శివారుపై తిరుగుతూ ఉంటే వారికి మనకు ఉన్న అనుబంధాలు పటిష్టమైనవి కానీ నేడు మోటార్ సైకిల్ కారులపై వెళ్లి పట్టుమని పది నిమిషాలు ఉండకుండా ఆ ఉన్నంత సేపు ఫోననే చూస్తూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించే సమయమే లేదు. ఇంటి నుండి వెళ్లేటప్పుడు శివారు వరకు సాగతోలుతూ లేదా బస్సు స్టాండ్ వరకు వచ్చి బస్సులోకి కిటికీలోనుంచి వెళ్ళొస్తామని చెప్తూ ఉంటే ఇరువురి కళ్ళలో చెమ్మగిల్లేవి. గుండె వేగంగా కొట్టుకునేది.ఒక ఏదో తెలియని నుభూతి,ఒక ఆర్ద్రత ఉండేది.అది శాశ్వతమైన ప్రేమ లేదు దానికి కామ.

ఎవరైనా అనారోగ్యంగా ఉంటే చుట్టుపక్కల వాళ్ళు ఖచ్చితంగా వెళ్లి పలకరించి సంప్రదాయం నాడుండేది వారి చుట్టాలు వచ్చి నెలలకు నెలలు సంవత్సరాలకు సంవత్సరాలు సేవలు చేసేవారు.కూతుళ్లు అల్లుళ్లు వచ్చి వారాలపాటు ఉండేవారు.నేడు కొడుకులు తండ్రికి సేవలు చేయాలంటే కొడుకు కోడలు ఉద్యోగానికి వెళతారు ఇంట్లో అనారోగ్యంగా ఉన్న వ్యక్తి ఒంటరిగా ఉండాలి మానసిక క్షోభ అనుభవిస్తారు. కోడళ్ళు కొడుకులు సూటి పోటీ మాటలతో గునపంతో గుచ్చినట్టుగా మాట్లాడుతారు.వారిని బ్రతికున్న శవంలా మారుస్తారు. వృద్ధాశ్రమాలలో పెట్టడం నేడు మరొక ఫ్యాషన్ పిల్లలు చదివి మంచి స్థితిలో ఉండాలని వాళ్లు కన్నా కలలు కలగా మిగులుతున్న పిల్లలైతే మంచి స్థితిలో ఉంటున్నారు. కానీ పెద్దవారు మాత్రం అక్కడ అనాథలవుతున్నారు.అవిగొప్ప అనుభూతినిచ్చిన రోజులు. మనసులో కల్మషం లేదు, ఈర్ష్య ఇప్పుడు ఉన్నంత లేదు ద్వేషం కనబడేది కాని తక్కువ. మానవ సంబంధాలు రంపంతో కోసిన తెగనంత బలంగా ఉండేవి కానీ నేడు మాట్లాడితేనే పుటుక్కున తెగిపోతాయి.

సాయంకాలం అందరూ అరుగులపై కూర్చుని ముచ్చట్లు చెప్పుకోవడం పల్లెల్లో కనబడేది నేడు అరుగులు లేవు ఇంట్లో గురుగులు లేవు. చిన్నపిల్లలకు నానమ్మ తాతయ్య అమ్మమ్మ లు చెప్పే కథలు కనపడవు వినబడవు కథలలో నీతి ఉండడం వల్ల పిల్లలకు మంచి రీతి అలవడేది. ఒకరింటికి ఇంకొకరు వెళ్లి మాట్లాడే వారు అలా అందరం ఒకటే అనే భావన ఏర్పడేది నేడు అది కొరబడింది. చుట్టాలు ఎవరింటికి వచ్చిన అందరూ పలకరించే వారు మళ్ళీ వారు వెళ్లేటప్పుడు అందరి ఇళ్లలోకి వెళ్లి మేము వెళ్తున్నాం అని చెప్పడం నా మదిలో మెదులుతూ ఉంది. అయ్యో ఉండకపోయారు ఇంకో రెండు రోజులు అని కడుపులో నుంచి అనేవారు. ఇప్పుడు ఎప్పుడు వెళ్తారు అని అడుగుతారు.

రామాయణం మహాభారతం దగ్గరలోని వీరుల కథలు చెప్పి పిల్లను ఉత్సాహపరిచి వారు ఆ పాత్రలలొ పరకాయప్రవేశం చేసినట్లుగా పిల్లలు అటువంటి నడకని పాటించే వారు.ఇప్పుడు పిల్లలకు రోల్ మోడల్ సినిమా తారలు క్రికెట్ తారలు గబ్బు మాట్లాడే రాజకీయ నాయకులు ఆదర్శాలుగా ఉన్నారు.

గ్రామంలో ఎవరైనా మరణిస్తే ఊళ్లో వాళ్లంతా ఆరోజు పనికి వెళ్లకుండా ఉండేవారు పక్క గ్రామంలో చనిపోతే తెలిసిన వారైతే పెళ్లి పరామర్శించేవారు. ఇప్పటి రోజులైతే చెప్పనవసరమే లేదు.

మనుషులకు మాయా ఆవరించింది భూముల కోసం హత్యలు చేసుకుంటున్నారు భూములకే విలువలు మనుషులకు కాదు మానవత్వం లేదు రాదు. లేని దానికోసం పరుగులు తీయడం ఉన్న నైతికతను నరికి నార తీయడం ఏ ఛీఛీ........ ఏం రోజులివి అంటారు. రోజులుకాదు మారింది మన మైండ్ సెట్.

ఆవుకు గడ్డి, లేనివానికి చెడ్డి, అవసరం ఉన్నవాడికి ఆహారం దానం చేద్దాం. వాస్తవిక ప్రపంచంలో బ్రతుకుదాం ప్రాచీన ఉచ్ఛసాంప్రదాయం వైపు పయనిద్దాం.... ఆదునికం, ప్రాచీన మేళవింపుతో సామరస్య సమాజం నిర్మిద్దాం

# కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలకు గుమ్మడిదల కాంగ్రెస్ నాయకులు దూరం...

సమస్త ప్రక్షాళనం/ గుమ్మడిదలదేశ రాజకీయాల్లో ప్రధాన ప్రతిపక్షం హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నప్పటికీ గుమ్మడిదల మండలంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదినోత్సవ వేడుకలకు దూరంగా ఉన్నారు. ఏదేమైనాప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్రభుత్వం గుమ్మడిదల మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఉత్సాహం లేకపోవడం శోచనీయం పార్టీ చేస్తున్నటువంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఫల అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లకుండా మేకపోతు గ్యాంబీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు అధికారంలో మేమున్నాం అన్ని సంక్షేమ పథకాలు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్నారు మా వల్లనే ప్రజలకు సమన్యాయం జరుగుతుందని మాటల పూర్తికే చెబుతున్నారు కానీ ప్రజాక్షేత్రంలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు జరిగే లాభాలను వివరించడంలో మండల కాంగ్రెస్ పార్టీ విఫలమైందని వివిధ గ్రామాల యువత నిరుత్సాహ పడుతున్నారు ప్రస్తుతం ఎమ్మెల్యేగా ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషిస్తున్నప్పటికీ పాలకపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఉత్సాహం తగ్గిపోయిందని మారుమూల గ్రామాలైనటువంటి ప్రజలు మహిళలు యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎంతో కష్టపడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడి ఎన్నో వ్యాయాప్రాసాలకు ఓర్చుకొని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీని మారుమూల గ్రామాలలో ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను తీసుకువెళ్లడంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో కొబ్బరికాయల వేలం

## 1 ఎకరం భూమి, చీరల వేలం పాట...



సమస్త ప్రక్షాళనం/ గుమ్మడిదల గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి వీరన్న గూడెం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో మూడు సంవత్సరాలకు గాను కొబ్బరికాయలు స్వామివారికి సమర్పించిన చీరలు స్వామి పేరున ఉన్నటువంటి 21 భూమి వేలంపాట మున్సిపల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు ఈ వేలం పాటకు దేవదాయ శాఖ పర్యవేక్షకులుగా సాకర్మెట్ల దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి సారా శ్రీనివాస్ వీరభద్ర స్వామి దేవాలయం కార్యనిర్వాహణ అధికారి రామ బ్రహ్మచారి సమక్షంలో వేలంపాటను ప్రారంభించారు. కొబ్బరికాయలుహొకొట్టెనుక గూడెం పి వెంకటేష్ 6,85,000/- అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలు బొంతపల్లి గ్రామానికి చెందిన ఆర్ పోచయ్యహొ2,70,000/- ఇరవై ఒక్క ఎకరం భూమి కవులు కే ప్రవీణ్ 4,65,000/-వేలం పాటలో దక్కించుకున్నారు కార్యక్రమంలో మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, మాజీ ధర్మకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్స్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు సీనియర్ అసిస్టెంట్ రవీంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకులు సోమయ్య, ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీలో భారీ చేరికలు



సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గం లోని ౧=ూ పార్టీ నారాయణఖేడ్ నియోజకవర్గం ఇన్చార్జ్ బాపు మల్ శెట్టి గారి నివాసంలో ౧=ూ పార్టీ అధ్యక్షురాలు కవిత గారి పాంచజన్యం లోని ఉచిత విద్య ,వైద్యం, రైతే రాజు,సామాజిక న్యాయం ,యువతకు ఉపాధి వంటి పథకాలకు అక్కర్షితులై కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నుండి తెలంగాణ రక్షణ సేన(౧=ూ) పార్టీలో చేరిన వివిధ గ్రామాల ముఖ్య నాయకులు నారాయణఖేడ్ నియోజకవర్గం వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ బి ఆర్ ఎస్ ముఖ్యమైన నాయకులు తెలంగాణ రక్షణ సేన(౧=ూ) పార్టీ నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జ్ బాపు మల్ శెట్టి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీ నుండి భారీగా టిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువగప్పి సాదరంగా ఆహ్వానించి పార్టీలో చేర్చుకున్నారు ,ఈ సందర్భంగా బాపు మల్ శెట్టి గారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజవర్గం లోని రాజకీయ నాయకులు హైదరాబాద్ కె పరిమితమయ్యారు ఇక్కడి ప్రజల సమస్యలను పట్టించుకునే నాయకుడే లేడన్నారు,ప్రజలు తమ సమస్యలను అదుకారులకు దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కొరకు ఎజుూా ణజుూఖ ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు, ఈరోజు ౧=ూ పార్టీలో చేరిన వారిలో శరణప్ప జగన్నాథ్ పూర్. నాగిరెడ్డి ఎనక్ పల్లి. కిషన్ నాయక్ నాగపూర్. సంగమేశ్ బోరంచ. సురేష్ పాటిల్ బాణాపూర్. మొహంచారి మోహన్ చారి బెల్లాపూర్ రేఖ నాయక్ హంగిర్గా ఎ.బుల్లి భాయ్ బాబు నాయక్ గార్లతో 20 కుటుంబాలు పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు భీమయ్య ముదిరాజ్ =ణ ూ×. విట్టల్ చారి. మాణిక్యం ముదిరాజ్ . మోహన్ నాయక్. ధీరజ్ ఆశీర్వాదం. ప్రశాంత్. నాగయ్య స్వామి. పండరి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ శంకరంపేట్ (ఆ) మండలం మూసాపేట్ గ్రామానికి చెందిన జోడు సంగమేష్ గారి నూతన గృహప్రవేశ కార్యక్రమము. మరియు శ్రీను గారి ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్,సర్పంచ్ అడివయ్య, మాజీ సర్పంచ్లు సత్యనారాయణ, శంకర్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యాదుల, వెంకట్ రెడ్డి, దేవయ్య, కొమురయ్య, కిష్టయ్య, గణేష్, ప్రశాంత్ సాగర్, సాయిబాబా తదితరులు ఉన్నారు.

## పరీక్షల నిర్వహణల్లో లోపాలతో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారమివ్వాలి : ప్రధానికి కాక్రోచ్ పార్టీ చీఫ్ లేఖ




దేశంలో పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలు, పేపర్ లీక్‌ల వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పరీక్షల గందరగోళం కారణంగా బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ రాశారు. తమ జీవిత కాలపు సొమ్మును ధారపోసి చదివించిన పిల్లలనే కోల్పోయి, ఆ కుటుంబాలు పూర్తిగా నిరుపేదలుగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలన్న తమ సంస్థ డిమాండ్‌ను దీప్కే పునరుద్ఘాటించారు. ఒకవేళ ప్రభుత్వం ఈ విషయంలో వెనకడుగు వేస్తే, ప్రస్తుత విద్యా వ్యవస్థలోని లోపాలను అంగీకరిస్తున్నట్లుగానే భావించాల్సి ఉంటుందని చెప్పారు.

పరీక్షల అనిశ్చితి భరించలేక గత కొన్ని వారాల్లోనే దేశంలో 11 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారని, అందులో 5 మరణాలు గడచిన 48 గంటల్లోనే జరిగాయని మోదీకి రాసిన లేఖలో అభిజీత్ పేర్కొన్నారు. అయితే, మంత్రి ధర్మేంద్రను తొలగించడం ప్రభుత్వ బలహీనతను కాకుండా జవాబుదారీతనం పట్ల నిబద్ధతను ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. మరోవైపు, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ విద్యా వ్యవస్థలో తక్షణ సంస్కరణలు తీసుకురావాలని తెలిపారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం పూర్తిగా సన్నగిల్లుతుందని దీప్కే పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా, జూన్ 20న కాక్రోచ్ జనతాపార్టీ రెండోసారి తన నిరసన ప్రదర్శనను చేపట్టనుంది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తన నిరసనలను కొనసాగించనుంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చింది. అంతకుముందు, జూన్ 6న చేపట్టిన నిరసన కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలు, నియామక పరీక్షల్లో జరిగిన అవకతవకల ఆరోపణలపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే, మొదటి నిరసనకు మంచి స్పందన రావడంతో, ప్రస్తుతం ఉద్యమాన్ని దేశంలోని ఇతర నగరాలకు కూడా విస్తరించాలని సీజేపీ యోచిస్తోంది.

### నిరసన ప్రదర్శనలో దీప్కేపై దాడి

ఇదిలా ఉండగా, కొద్దిరోజుల క్రితం అభిజీత్ దీప్కేపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. జైపూర్‌లో నిరసన కార్యక్రమంలో అతడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండగా, కొందరు వ్యక్తులు అతడి వద్దకు దూసుకువచ్చారు. దీప్కే మద్దతుదారులు ఆయనను తమ భుజాలపైకి ఎత్తుకున్న సమయంలో, గుంపులో ఉన్న కొందరు అభిజీత్ చెంపపై కొడుతూ, దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడే ఉన్న సీజేపీ కార్యకర్తలు వెంటనే స్పందించి, దీప్కేను కొట్టిన వ్యక్తులపై మూకుమ్మడి దాడి చేశారు. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, ఆ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో ఫుల్ వైరలయ్యాయి. అయితే, ఈ విషయంపై అభిజీత్ స్పందిస్తూ, భౌతిక దాడులు పిరికితనానికి నిదర్శమని చెప్పారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై శాంతియుత మార్గంలో తమ గళాన్ని వినిపిస్తూనే ఉంటామని ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురవ్వద్దని యువతకు సూచించారు. మరోవైపు, జైపూర్‌లోని అమరవీరుల స్మారక చిహ్నం వద్ద సీజేపీ నిరసన చేపట్టిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే, అభిజీత్‌పై దాడి చేసిన నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.




# నీట్ రీ ఎగ్జామ్‌కు రంగం సిద్ధం

# దేశవ్యాప్తంగా శనివారం మాక్ డ్రిల్

జూన్ 21న (ఆదివారం) నీట్ (యూజీ) రీ ఎగ్జామ్ జరగనుంది. ఈసారి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం పరీక్ష నిర్వహణ సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా) భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది. పరీక్షను పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు జూన్ 20న దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించనుంది. అంతకుముందు ప్రశ్నా పత్రాల లీకేజీ ఆరోపణలు, భద్రతా ఆందోళనల నేపథ్యంలో ఈసారి ఎలాంటి లోపాలకు అవకాశం లేకుండా పటిష్ట భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నట్లు ఎన్‌టీఏ స్పష్టం చేసింది.

ఇందులో భాగంగానే పరీక్ష రోజు మాదిరిగానే నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా, ప్రశ్నాపత్రాల రవాణా నుంచి మొదలుకొని అభ్యర్థుల తనిఖీ వరకు అన్ని వ్యవస్థలు సజావుగా పనిచేస్తున్నాయో లేదో చూసేందుకు ముందస్తుగా ఈ మాక్ డ్రిల్‌ను నిర్వహిస్తున్నారు. ఇందుకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుండటం విశేషం.

దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో పెన్ అండ్ పేపర్ మోడ్‌లో నీట్ రీ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు 22.79 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరుకానున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు నీట్ టెస్ట్ జరగనుంది. దివ్యాంగ అభ్యర్థులకు అదనంగా సమయం కేటాయిస్తారు. వారికి సాయంత్రం 6.20 గంటల వరకు అవకాశం ఉంటుంది. నీట్ రీ ఎగ్జామ్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సహా పోలీసులు, ప్రత్యేక భద్రతా బృందాలు, పరీక్ష నిర్వహకులతో కలిపి మొత్తం 2 లక్షల మందికిపైగా సిబ్బందిని మోహరించినట్లు ఎన్‌టీఏ తెలిపింది.

### మల్టీ లేయర్ సెక్యూరిటీ

గతంలో నీట్ ఎగ్జామ్‌కు సంబంధించి ఆరోపణలు రాగా ఈసారి ఎన్‌టీఏ మరింత కఠినమైన భద్రతా ప్రమాణాలు అమలు చేస్తోంది. ఇక్కడ జీఎస్టీ ట్రాకింగ్ ఉన్న వాహనాల్లో ప్రశ్నపత్రాల రవాణా, పోలీస్ ఎస్కార్ట్‌లతో భద్రత, అన్ని కేంద్రాల్లోనూ సీసీటీవీ నిఘా వ్యవస్థ, ఢిల్లీలోని చీూా సెంట్రల్ కంట్రోల్ రూం నుంచి పరీక్షా కేంద్రాల్లోని సీసీటీవీ కెమెరాల్ని రియల్ టైమ్ మానిటరింగ్ చేయనున్నారు. దీని వల్ల ప్రతి టెస్ట్ సెంటర్‌ను అధికారులు లైవ్‌లో పర్యవేక్షించే వీలుంటుంది. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధ్రువీకరణ, హై సెన్సిటివిటీ మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు నిర్వహించనున్నారు.

### బయోమెట్రిక్ సమస్యలున్నా పరీక్ష రాయొచ్చు

ఒకవేళ వేలిముద్రలు సరిగా పడకపోయినా, సాంకేతిక సమస్యలు లేదా యూఐడీఏఐ కనెక్టివిటీ లోపాలతో బయోమెట్రిక్ వెరిఫికేషన్ జరగకపోయినా విద్యార్థుల్ని పరీక్షకు అనుమతిస్తామని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. అలాంటి విద్యార్థులు సెంటర్ సూపరింటెండెంట్ ముందు రిట్టెన్ అండర్ టేకింగ్‌పై (లిఖితపూర్వక హామీ పత్రం) సంతకం చేసి, మాన్యువల్ ఐడెంటిటీ వెరిఫికేషన్ (ఇతర గుర్తింపు కార్డు) అనంతరం



పరీక్ష రాయొచ్చు.

విద్యార్థుల్ని పరీక్ష కేంద్రాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటలలోపు చేరుకోవాలని సూచించారు అధికారులు. ఆ తర్వాత అసలు ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. ఇక విద్యార్థులు తప్పనిసరిగా పరీక్ష కేంద్రాలకు అడ్మిట్ కార్డ్ ప్రింట్ కాపీ, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, ఒరిజినల్ ఫొటో ఐడీ తీసుకెళ్లాలి. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు ట్రాన్స్‌పరెంట్ వాటర్ బాటిల్ తీసుకెళ్లొచ్చు. డయాబెటిస్ ఉన్న వారు షుగర్ టాబ్లెట్స్, అరటి పండ్లు, యాపిల్, నారింజ పండ్లు వంటివి తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుంది. ఇక మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్‌లు, కాలిక్యులేటర్స్, బ్లూటూత్ పరికరాలు, జువెల్లరీ, వాలెట్స్ వంటివి తీసుకెళ్లరాదు.

### పేపర్ లీక్ ప్రచారంపై కేంద్రం స్పందన

నీట్ రీ ఎగ్జామ్ నేపథ్యంలో మళ్లీ ఆ ప్రశ్నపత్రం లీక్ అయిందని ఒక వీడియో సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతుండగా కేంద్రం దీనిపై స్పందించింది. పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఆ వీడియో ఫేక్ అని తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా స్పష్టత ఇచ్చింది. పరీక్షకు ముందు వ్యక్తికిగానీ, సంస్థకు గానీ క్వశ్చన్ పేపర్ అందే అవకాశమే లేదని, షెడ్యూల్ ప్రకారమే పరీక్ష జరుగుతుందని పేర్కొంది.

మరోవైపు నీట్ రీ ఎగ్జామ్‌ను నిలిపివేయాలని పలువురు అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఇక్కడ వారికి నిరాశే ఎదురైంది. పరీక్షను నిలిపివేసేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించగా జూన్ 21న యథాతథంగానే పరీక్షను నిర్వహించనున్నారు. నీట్ ఎగ్జామ్ నిలిపివేతకు సంబంధించి అత్యవసర విచారణ జరపాలని పలు పిటిషన్లు దాఖలు కాగా ఇవన్నీ తిరస్కరణకు గురయ్యాయి.

# రాజ్యసభలో పెరుగుతున్న బీజేపీ బలం..

కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఇప్పుడు రాజ్యసభలోనూ తన బలాన్ని మరింత పెంచుకుంటున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏకు అనుకూలంగా రావడంతో, ఆ కూటమి సంఖ్యాబలం గణనీయంగా పెరిగింది. దీంతో భవిష్యత్తులో కీలక బిల్లులను ఆమోదించుకునే దిశగా బీజేపీ మరింత బలపడుతున్నట్లు కనిపిస్తోంది.కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఇప్పుడు రాజ్యసభలోనూ తన బలాన్ని మరింత పెంచుకుంటున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏకు అనుకూలంగా రావడంతో, ఆ కూటమి సంఖ్యాబలం గణనీయంగా పెరిగింది. దీంతో భవిష్యత్తులో కీలక బిల్లులను ఆమోదించుకునే దిశగా బీజేపీ మరింత బలపడుతున్నట్లు కనిపిస్తోంది.జూన్ 18 వరకు దేశంలోని 10 రాష్ట్రాల్లో 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో ఎక్కువ స్థానాలు ఎన్డీఏ ఖాతాలోకి వెళ్లాయి. తొలుత ఏకగ్రీవంగా ఎన్నికైన 24 మంది సభ్యుల్లో 19 మంది ఎన్డీఏ కూటమికి చెందినవారు కాగా, జార్ఖండ్‌లో జరిగిన ఎన్నికలో పరిమల్ నత్వానీ విజయం సాధించడంతో ఆ సంఖ్య 20కి చేరింది. ప్రస్తుతం రాజ్యసభలో ఎన్డీఏ కూటమి మొత్తం బలం 152 స్థానాలకు చేరినట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా రాజ్యాంగ సవరణలకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీకి ఎన్డీఏ కేవలం 11 సీట్ల దూరంలో ఉండటం విశేషం. దీంతో భవిష్యత్తులో రాజ్యాంగ సవరణలకు సంబంధించిన కీలక బిల్లులను సులభంగా ఆమోదించే అవకాశం ఏర్పడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.



ఇక పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు కూడా ఎన్డీఏకు కలిసి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేయడంతో ఆ స్థానాలపై చర్చ మొదలైంది. భవిష్యత్తులో మరికొంతమంది ఎంపీలు కూడా పార్టీని వీడే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. అలాంటి పరిస్థితి ఏర్పడితే, ఆ ఖాళీ స్థానాలను బీజేపీ దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

అదే సమయంలో బిజూ జనతా దళ్ (బీజేడీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) వంటి పార్టీలు అధికారికంగా ఏ కూటమిలోనూ లేకపోయినా, పలు కీలక సందర్భాల్లో ఎన్డీఏకు మద్దతు ఇస్తూ వచ్చాయి. బీజేడీకి ఐదుగురు, వైఎస్సార్‌సీపీకి ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండటం కూడా ఎన్డీఏకు అదనపు బలంగా మారే అవకాశం ఉంది.ఇక కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష భారత కూటమి బలం తగ్గుతున్నట్లు కనిపిస్తోంది. డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి మిత్రపక్షాలు దూరం కావడంతో ఆ కూటమి సంఖ్య 64 మంది సభ్యుల వద్దే నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో రాజ్యసభలో ఎన్డీఏ ఆధిపత్యం మరింత పెరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే పార్లమెంట్ సమావేశాలు దేశ రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# అయోధ్య రామయ్యకు కోటీశ్వరుల మామిడి.. లక్ష విలువైన పండును నైవేద్యంగా సమర్పించిన రైతు!

అయోధ్య రామయ్యకు కోటీశ్వరుల మామిడి.. లక్ష విలువైన పండును నైవేద్యంగా సమర్పించిన రైతు!
అయోధ్యలో భవ్యమైన రామాలయం ప్రారంభమైనప్పటి నుండి స్వామివారికి దేశవిదేశాల నుండి రకరకాల విశిష్టమైన కానుకలు అందుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే తాజాగా బాలరాముడి పాదాల చెంతకు ఒక అరుదైన, అత్యంత ఖరీదైన పండు వచ్చి చేరింది. ప్రపంచంలోనే అత్యధిక ధర పలికే జపాన్ దేశపు మియాజాకీ మామిడి పండును (వీఅఝఓఝనెఅ మీఝఅస్త్రశీ) రామ్‌లల్లాకు ప్రసాదంగా సమర్పించారు. ఈ అపురూపమైన నైవేద్యం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

అయోధ్య రాముడికి భక్తులు ఎన్నో రకాల అపురూపమైన కానుకలను సమర్పిస్తుంటారు. తాజాగా, రామ్‌లల్లాకు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన జపనీస్ రకం మియాజాకీ మామిడి పండును నైవేద్యంగా సమర్పించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ మామిడి పండ్ల ధర కిలో రూ. 2.5 లక్షల నుండి రూ. 3 లక్షల వరకు ఉంటుంది. అంటే ఒక్కో పండు విలువ దాదాపు రూ. 1 లక్ష వరకు పలుకుతుంది. విశేషం ఏమిటంటే..

ఒక్క పండు ధర రూ. 1 లక్ష!:

జపాన్‌కు చెందిన ఈ మియాజాకీ రకం మామిడిని తైయో-నో-తమాగో లేదా సూర్యుని గుడ్డు (జుస్త్రస్త్ర శీట ్ష్త్రవ ాబఅ) అని కూడా పిలుస్తారు. దీని ప్రత్యేకమైన ఎరుపు-ఎరుపు రంగు, అద్భుతమైన తీపి, ఎక్కువ పీచు పదార్థం, పోషక విలువల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి భారీ డిమాండ్ ఉంది. గ్లోబల్ మార్కెట్‌లో ఈ మామిడి పండ్లు కిలో రూ. 2.5 లక్షల నుండి రూ. 3 లక్షల వరకు అమ్ముడవుతాయి. ఈ లెక్కన ఒక్కో మామిడి పండు ధర సుమారు రూ. 1 లక్ష వరకు ఉంటుంది.





అయోధ్య మట్టిలోనే పండిన అద్భుతం:

ఈ అరుదైన పండు జపాన్ నుండి దిగుమతి చేసుకున్నది కాదు, అయోధ్యకు చెందిన ఓంప్రకాష్ సింగ్ అనే స్థానిక రైతు తన సొంత తోటలోనే దీన్ని విజయవంతంగా పండించారు. దాదాపు రెండేళ్ల క్రితం ఆయన మియాజాకీ మామిడి మొక్కను తెచ్చి, అయోధ్య వాతావరణానికి ఇది తట్టుకుంటుందో లేదోనని ప్రయోగాత్మకంగా నాటారు. ఆయన శ్రమ ఫలించి ఈ సీజన్‌లో ఆ చెట్టుకు దాదాపు డజను పండ్లు కాశాయి. ఒక్కో పండు బరువు 150 గ్రాముల నుండి 300 గ్రాముల వరకు తూగింది.

సాంప్రదాయబద్ధంగా నైవేద్యం:

మన దేశంలో మొదటి పంటను దేవుడికి సమర్పించడం ఒక పవిత్రమైన ఆనవాయితీ. ఆ సాంప్రదాయాన్ని పాటిస్తూ, తన తోటలో పండిన మొట్టమొదటి మియాజాకీ మామిడి పండును ఓంప్రకాష్ సింగ్ తన గురువుగారితో కలిసి వెళ్లి రాముడికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ మహంత్ సీతారాం దాస్ జీ మాట్లాడుతూ.. ఈ మామిడి పండు రంగు సూర్య భగవానుడి కాంతిని పోలి ఉందని, విశ్వాన్ని ప్రకాశింపజేసే రాముడికి సూర్య వర్ణంలో ఉన్న ఈ పండ్ల రాజును సమర్పించడం ఎంతో అద్భుతమైన విషయమని కొనియాడారు. అయోధ్య మట్టిలో ఇలాంటి అంతర్జాతీయ స్థాయి పంటలు పండటం వ్యవసాయ రంగంలో ఒక గొప్ప మైలురాయి అని నిపుణులు ప్రశంసిస్తున్నారు.

# పరాకాష్టకు చేరిన ఆస్పత్రి నిర్లక్ష్యం.. విరిగింది కుడి చేయి.. ప్లాస్టర్ వేసింది ఎడమ చేతికి..!

ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లాలో ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఆరేళ్ల బాలిక కుడి చేయి విరిగితే, వైద్య సిబ్బంది పొరపాటున ఆమె ఎడమ చేతికి ప్లాస్టర్ వేయడం కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆస్పత్రి యాజమాన్యం అప్రమత్తమై విచారణకు ఆదేశించింది.ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లాలో ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఆరేళ్ల బాలిక కుడి చేయి విరిగితే, వైద్య సిబ్బంది పొరపాటున ఆమె ఎడమ చేతికి ప్లాస్టర్ వేయడం కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆస్పత్రి యాజమాన్యం అప్రమత్తమై విచారణకు ఆదేశించింది.

సదర్ కోత్వాలి పరిధిలోని భుజౌలి కాలనీకి చెందిన అల్పనా ఉపాధ్యాయ్ తన ఆరేళ్ల కుమార్తె శంభవిని చికిత్స కోసం మహర్షి డియోరాహా బాబా వైద్య కళాశాలకు తీసుకువెళ్లారు. గాయపడిన బాలికకు వైద్యులు ఎక్స్‌రే పరీక్ష నిర్వహించగా, కుడి చేతిలో ఫ్రాక్చర్ ఉన్నట్లు తేలింది. అనంతరం ఆమెను ఆర్థోపెడిక్ విభాగానికి పంపించారు. అక్కడ వైద్యుడు కుడి చేతికి ప్లాస్టర్ వేయాలని సూచించినప్పటికీ, చికిత్స సమయంలో సిబ్బంది ఘోర పొరపాటు చేశారు.



విరిగిన కుడి చేతికి బదులుగా ఎడమ చేతికి ప్లాస్టర్ వేశారు.కొంతసేపటి తర్వాత ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే వైద్యులను, ఆస్పత్రి చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. విషయం వెలుగులోకి రావడంతో ఆస్పత్రి యాజమాన్యం తీవ్రంగా పరిగణించింది. వెంటనే ముగ్గురు వైద్యులతో ప్రత్యేక దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసి ఘటనపై విచారణ చేపట్టింది. దర్యాప్తులో ఆస్పత్రిలో అధిక రద్దీ కారణంగా సిబ్బందిపై పని భారం ఎక్కువగా ఉండటంతో ఈ మానవ తప్పిదం జరిగినట్లు కమిటీ గుర్తించింది. అయితే సంబంధిత ఆరోగ్య కార్యకర్త నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించిందని నివేదికలో పేర్కొంది. కమిటీ సిఫార్సుల మేరకు ఆ ఉద్యోగిని వెంటనే ఆర్థోపెడిక్ విభాగం నుంచి తొలగించారు.ఈ ఘటనపై స్పందించిన ఆస్పత్రి సీఎంఎస్ డాక్టర్ హెచ్.కె. మిశ్రా, బాధ్యుడైన ఆరోగ్య కార్యకర్తను విధుల నుంచి తప్పించామన్నారు. అతని ఒక వారం జీతాన్ని కూడా నిలిపివేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్య ఘటనలు పునరావృతం కాకుండా అన్ని విభాగాల సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించినట్లు చెప్పారు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవల నాణ్యత, సిబ్బంది బాధ్యతపై మరోసారి చర్చ మొదలైంది.

## న్యూటన్ 'గొప్ప పైలట్' అట.. పాఠ్యపుస్తకాలలో 1,678 తప్పులు గుర్తించి షాక్‌లో రాష్ట్ర ప్రభుత్వం!



ఒడిశా ప్రభుత్వ పాఠశాలల కోసం రూపొందించిన 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలలో ఏకంగా 1,678 తప్పులు గుర్తించబడ్డాయి. సర్ ఐజాక్ న్యూటన్‌ను 'గొప్ప పైలట్'గా పేర్కొనడం, హంపిని కోణార్క్‌గా చూపించడం వంటి పొరపాట్లు వివాదానికి దారితీయడంతో ప్రభుత్వం విచారణ కమిటీని ఏర్పాటు చేసింది.
భువనేశ్వర్: ఒడిశా ప్రభుత్వ పాఠశాలల కోసం సిద్ధం చేసిన కొత్త పాఠ్యపుస్తకాలలో భారీ స్థాయిలో తప్పులు వెలుగుచూడడంతో రాష్ట్రవ్యాప్తంగా వివాదం చెలరేగింది. 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థుల కోసం రూపొందించిన పుస్తకాలలో మొత్తం 1,678 తప్పులు గుర్తించినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయి విచారణకు ఆదేశించిన ప్రభుత్వం, ఏడు రోజుల్లో నివేదిక సమర్పించాలని ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది.

జాతీయ విద్యా విధానం (చీజూ) 2020, ఒడిశా పాఠ్యప్రణాళిక ఫ్రేమ్‌వర్క్-2025 ఆధారంగా 2026-27 విద్యా సంవత్సరానికి ఈ పుస్తకాలను రూపొందించారు. అయితే పుస్తకాలు పాఠశాలలకు చేరిన తర్వాత ఉపాధ్యాయులు వాటిలో వాస్తవ, శాస్త్రీయ, భౌగోళిక, ముద్రణ సంబంధిత అనేక పొరపాట్లను గుర్తించారు.

న్యూటన్‌ను 'గొప్ప పైలట్'గా వర్ణించిన పాఠ్యపుస్తకం

అత్యంత చర్చనీయాంశమైన తప్పు సర్ ఐజాక్ న్యూటన్‌కు సంబంధించినది. ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త అయిన న్యూటన్‌ను ఒక పాఠ్యపుస్తకంలో "గొప్ప పైలట్"గా పేర్కొనడం విమర్శలకు దారితీసింది. విద్యా రంగంలో ఇది తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

కాశీ-అయోధ్య యాత్రకు ఐఆర్‌సీటీసీ సూపర్ ఆఫర్.. 9 రోజుల్లో 5 పవిత్ర

ఇదొక్కటే కాదు.. కర్ణాటక శాసనసభ భవనం ఫోటోను ఒడిశా శాసనసభగా, అలాగే హంపి ఆలయ సముదాయం చిత్రాన్ని కోణార్క్ సూర్యదేవాలయంగా ప్రచురించడం కూడా వివాదాస్పదమైంది.

8వ తరగతి పుస్తకాలలోనే 705 తప్పులు

పాఠశాల మరియు ప్రజా విద్యాశాఖ వివరాల ప్రకారం, అన్ని తరగతుల పుస్తకాలలో కలిపి 1,678 తప్పులు గుర్తించగా, వాటిలో అత్యధికంగా 8వ తరగతి పాఠ్యపుస్తకాలలోనే 705 తప్పులు ఉన్నట్లు తేలింది.

గుర్తించిన కొన్ని ప్రధాన తప్పులు

ఒడిశాలోని నియామ్‌గిరి కొండలను జార్ఖండ్‌లో ఉన్నట్లు చూపించడం
గంజాం జిల్లాలోని బ్రహ్మపూర్‌ను నగరంగా కాకుండా జిల్లాగా పేర్కొనడం
గోధుమ, వరి పంటలను తప్పుగా గుర్తించడం
ఉష్ణోగ్రతను పీడనంగా వివరించడం"ఆహార వలయం"కు బదులుగా "ఆహార చక్రం" అని ముద్రించడం
"ఈక్వినాక్స్" స్థానంలో "ఈక్వేటర్" అనే పదాన్ని ఉపయోగించడం
పాధ్యాయులకు సవరణల జాబితావిద్యార్థుల చదువుపై ప్రభావం పడకుండా ఉండేందుకు విద్యాశాఖ ఇప్పటికే అన్ని పాఠశాలలకు ఎరాటా (సవరణల) జాబితా పంపించింది. తరగతి గదుల్లో బోధన సమయంలో ఆ సవరణలను అనుసరించాలని ఉపాధ్యాయులకు సూచించింది.

బాధ్యులపై కఠిన చర్యలు: సీఎం ఆదేశం

ఈ అంశంపై ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠ్యపుస్తకాల రూపకల్పన, సంపాదకీయం, నాణ్యత తనిఖీ ప్రక్రియల్లో జరిగిన లోపాలను గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోక్ సేవా భవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పాఠశాల, సామూహిక విద్యాశాఖ మంత్రి నిత్యానంద గోండ్, ప్రధాన కార్యదర్శి అను గార్గ్‌తో పాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

అసలు ప్రశ్న ఇదే..!

విద్యార్థుల చేతికి చేరే ముందు అనేక స్థాయిల తనిఖీలు జరగాల్సిన పాఠ్యపుస్తకాలలో ఏకంగా 1,678 తప్పులు ఎలా మిగిలిపోయాయి? నాణ్యత తనిఖీ వ్యవస్థలో ఎక్కడ వైఫల్యం జరిగింది? అనే ప్రశ్నలు ఇప్పుడు విద్యావేత్తలు, తల్లిదండ్రులు, ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ ఘటన ఒడిశా విద్యాశాఖ పనితీరుపై అనేక సందేహాలను రేకెత్తిస్తోంది.

## రూ. 6 వేల చలాన్ వేసిన పోలీసుకే షాక్.. వెంబడించిన యువకుడు ఏం చేశాడో తెలుసా?

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఒక ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినందుకు భారీ జరిమానా విధించిన పోలీసు అధికారికే ఓ యువకుడు ఎదురుప్రశ్నలు వేయడం చర్చనీయాంశంగా మారింది. చట్టం అందరికీ సమానంగా వర్తించాలనే అంశాన్ని ప్రస్తావిస్తూ అతడు అడిగిన ప్రశ్నలకు నెటిజన్లు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఒక ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినందుకు భారీ జరిమానా విధించిన పోలీసు అధికారికే ఓ యువకుడు ఎదురుప్రశ్నలు వేయడం చర్చనీయాంశంగా మారింది. చట్టం అందరికీ సమానంగా వర్తించాలనే అంశాన్ని ప్రస్తావిస్తూ అతడు అడిగిన ప్రశ్నలకు నెటిజన్లు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు. వివరాల ప్రకారం, హెల్మెట్ లేకుండా బైక్ నడుపుతున్న ఒక యువకుడిని ట్రాఫిక్ పోలీసులు తనిఖీల సమయంలో ఆపారు. హెల్మెట్ ధరించకపోవడంతో పాటు వాహనం నంబర్ ప్లేట్ కూడా దెబ్బతిన్నట్లు గుర్తించిన పోలీసులు అతనికి మొత్తం ₹6,000 జరిమానా విధించారు. భారీ మొత్తంలో చలాన్ రావడంతో యువకుడు షాక్‌కు గురయ్యాడు. అయితే జరిమానాపై వాదనకు దిగకుండా, తనకు జరిమానా విధించిన పోలీసు అధికారిపైనే దృష్టి పెట్టాడు.

అతనికి జరిమానా విధించిన పోలీసు అధికారి కూడా హెల్మెట్ లేకుండానే బైక్ నడుపుతున్నట్లు యువకుడు గమనించాడు. దీంతో వెంటనే అతడిని వెంబడిస్తూ వీడియో రికార్డ్ చేయడం ప్రారంభించాడు. "సామాన్య ప్రజలు హెల్మెట్ లేకుంటే భారీ జరిమానాలు విధిస్తున్నారు. మరి మీరు హెల్మెట్ లేకుండా ఎలా తిరుగుతున్నారు? మీకు కూడా చలాన్ వేస్తారా?" అంటూ సూటిగా ప్రశ్నించాడు. ఈ సంభాషణ మొత్తాన్ని తన మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.

# ఫ్రాన్స్‌కు చేరిన ఏపీ, తెలంగాణ ఖ్యాతి.. విదేశీ అగ్రనేతలకు తెలుగు కానుకలు ఇచ్చిన మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చారు. ఫ్రాన్స్, స్లోవేకియా దేశాధినేతలకు ప్రధాని మోదీ అదిరిపోయే గిఫ్ట్స్ ఇచ్చారు. అందులో మన తెలుగు రాష్ట్రాల కళల వైభవాలు కూడా ఉండడం గమనార్హం. ఫ్రాన్స్ అధ్యక్షుడికి 6 నెలలు శ్రమించి గీసిన కలంకారీ మహాభారత పెయింటింగ్, ఆ దేశ ప్రథమ మహిళకు పోచంపల్లి పట్టు వంటి కానుకలను అందజేశారు.ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్, స్లోవేకియా అధికారిక పర్యటనను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం ఢిల్లీ చేరుకున్నారు. ఈ పర్యటన కేవలం ఉన్నత స్థాయి దౌత్య చర్చలకే పరిమితం కాకుండా భారతదేశపు సంపన్న హస్తకళల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా సాగింది. తన కల్చరల్ డిప్లొమసీలో భాగంగా.. ఆయా దేశాల అగ్రనేతలకు మోదీ అందించిన ప్రత్యేక కానుకలు అంతర్జాతీయంగా హాట్ టాపిక్‌గా మారాయి. మన తెలుగు రాష్ట్రాల కళలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల విశిష్ట ఉత్పత్తులను ఆయన బహూకరించారు.

ఫ్రాన్స్ దేశానికి తెలుగు కళల వైభవం

ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌కు మహాభారత కలంకారీ పెయింటింగ్‌ను మోదీ బహుమతిగా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ విశిష్ట పెయింటింగ్‌ను కేవలం పెన్-డ్రాయింగ్ టెక్నిక్స్‌తో సహజ సిద్ధమైన రంగులతో రూపొందించడానికి కళాకారులకు 6 నెలల సమయం పట్టింది. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి కర్తవ్య బోధ చేసే ఘట్టాలతో పాటు.. నైతిక నాయకత్వం, శాంతి, మానవ విలువల సందేశాన్ని ఈ చిత్రం ప్రతిబింబిస్తుంది. ఫ్రాన్స్ ప్రథమ మహిళ బ్రిగిట్టే మాక్రాన్‌కు పోచంపల్లి సిల్క్ స్టోల్‌ను మోదీ అందించారు. తెలంగాణకు చెందిన ప్రసిద్ధ ఇకత్ చేనేత శైలిలో రూపొందించిన ఈ సిల్క్ స్టోల్‌ను ఆమెకు బహూకరించారు. ఫ్యాషన్‌కు కేరాఫ్ అయిన ఫ్రాన్స్ దేశాన్ని ఆకట్టుకునేలా దీని జ్యామితీయ, పూల డిజైన్లు అలరించాయి.





స్లోవేకియా ప్రధానికి కాశ్మీరీ పట్టు తివాచీ

స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోకు ప్రధాని మోదీ అత్యంత ప్రతిష్టాత్మకమైన కాశ్మీరీ సిల్క్ కార్పెట్‌ను కానుకగా ఇచ్చారు. శ్రీనగర్ ప్రాంతానికి చెందిన కళాకారులు స్వచ్ఛమైన ప్రకృతి సిద్ధమైన పట్టుతో ఎంతో క్లిష్టమైన డిజైన్లతో దీనిని చేత్తో నెయ్యడానికి కొన్ని నెలల నుండి సంవత్సరాల కాలం పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా దీనికి లగ్జరీ ఆర్ట్ ఫామ్‌గా మంచి గుర్తింపు ఉంది.

స్లోవేకియా అధ్యక్షుడికి హిమ్రూ సిల్క్ టై & థేవా కఫ్లింక్స్

స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రినికి ప్రధాని మోదీ రెండు అద్భుతమైన కానుకలను అందించారు.

హిమ్రూ సిల్క్ టై ఉ పాకెట్ స్క్వేర్: ఔరంగాబాద్ ప్రాంతానికి చెందిన సాంప్రదాయ హిమ్రూ చేనేత శైలిలో రూపొందించిన సిల్క్ కాటన్ బ్లెండ్ టై సెట్ ఇది. భౌగోళిక గుర్తింపు పొందిన ఈ వస్త్రం దాని రివర్సిబుల్ వీవింగ్ శైలికి ప్రసిద్ధి.

హ్యాండ్‌క్రాఫ్టెడ్ థేవా మోటిఫ్ కఫ్లింక్స్: రాజస్థాన్‌లోని ప్రతాప్‌గఢ్‌కు చెందిన పురాతన, అరుదైన థేవా జ్యువెలరీ టెక్నిక్‌తో తయారు చేసిన కఫ్లింక్స్ ఇవి. రంగుల గాజుపై బంగారు రేకులను కరిగించి ప్రకృతి డిజైన్లతో దీనిని అత్యంత నైపుణ్యంతో రూపొందిస్తారు. ఇది కూడా జీఐ ట్యాగ్ పొందిన విశిష్ట కళ.

స్పీకర్‌కు ఆయుర్వేద గ్రంథాలు ఉ బీహార్ స్వీట్ తెకువా

స్లోవేకియా స్పీకర్ రిచర్డ్ రాసికి ప్రధాని మోదీ భారతదేశ ప్రాచీన వైద్య విజ్ఞానాన్ని, సాంప్రదాయ రుచులను పరిచయం చేశారు. భారతీయ ఆయుర్వేద వైద్యానికి మూలస్తంభాలైన ఆచార్య చరక రాసిన చరక సంహిత, అలాగే ప్రపంచంలోనే తొలి శస్త్రచికిత్సల వివరాలు ఉన్న సుశ్రుత సంహిత గ్రంథాలను ఆయనకు బహూకరించి భారతీయ విజ్ఞాన గొప్పతనాన్ని చాటారు. అంతేకాకుండా గోధుమ పిండి, బెల్లం, నెయ్యి, సోంపు గింజలతో తయారు చేసే బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల సాంప్రదాయ పండుగ ప్రసాదం తెకువాను కూడా మోదీ ఆయనకు తినిపించడం విశేషం. ఈ విధంగా ప్రధాని మోదీ తన పర్యటనలో భారతదేశంలోని ప్రతి మూలన ఉన్న సాంస్కృతిక వారసత్వాన్ని, వైవిధ్యాన్ని అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శించి సరికొత్త మైలురాయిని లిఖించారు.

# 125 ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో జనాభా లెక్కలు ఎలా తీశారో తెలుసా? ఈ రంగుల రహస్యం వింటే షాకవుతారు!

నేటి ఆధునిక యుగంలో జనగణన (జవఅంబం) అనగానే మనకు కంప్యూటర్లు, ఆన్‌లైన్ ఫారాలు, డిజిటల్ డేటా బేస్‌లు గుర్తుకు వస్తాయి. కానీ, ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం, సదుపాయాలు లేని కాలంలోనే హైదరాబాద్ సంస్థానంలో జనాభాను లెక్కించడానికి ఒక వినూత్నమైన, అద్భుతమైన పద్ధతిని ఉపయోగించారంటే నమ్మడం కష్టం. 125 ఏళ్ల క్రితం, అంటే 1901లో హైదరాబాద్‌లో నిర్వహించిన జనాభా లెక్కల సేకరణ విధానం అప్పటి పాలనా వ్యవస్థ దూరదృష్టికి నిదర్శనంగా నిలిచింది.నేడు జనగణన అంటే కంప్యూటర్లు, డిజిటల్ డేటా, ఆన్‌లైన్ సర్వేలు గుర్తుకు వస్తాయి. కానీ, 125 ఏళ్ల క్రితమే హైదరాబాద్ సంస్థానంలో జనాభా లెక్కల కోసం వినూత్న పద్ధతిని అమలు చేశారంటే ఆశ్చర్యమే. 1901 జనగణన సందర్భంగా హైదరాబాద్‌లో అధికారులు రంగురంగుల కాగితపు చీటీలను, ప్రత్యేక గుర్తులను ఉపయోగించి ప్రజల వివరాలను సేకరించారు. అప్పటి పరిస్థితుల్లో ఇది అత్యంత ఆధునికమైన, సమర్థవంతమైన విధానంగా గుర్తింపు పొందింది.

1901లో నిర్వహించిన జనగణన హైదరాబాద్‌లో జరిగిన రెండో అధికారిక లెక్కల సేకరణ. 1891 జనగణనలో ఉపయోగించిన పాత ట్యాలీ మార్క్ విధానం సమయం ఎక్కువ తీసుకోవడంతో పాటు క్లిష్టంగా ఉండేదని అధికారులు భావించారు. దీంతో కొత్తగా రంగుల చీటీల విధానాన్ని ప్రవేశపెట్టారు. మతాల ఆధారంగా వేర్వేరు రంగుల చీటీలను కేటాయించారు. హిందువులకు గోధుమరంగు (బ్రౌన్), ముస్లింలకు ఆకుపచ్చ, క్రైస్తవులకు గులాబీ రంగు చీటీలు ఇచ్చారు. జైనులకు నీలం రంగు, ఇతర మతాల వారికి తెలుపు రంగు చీటీలు కేటాయించారు.కేవలం మతం మాత్రమే కాకుండా వ్యక్తుల లింగం, వైవాహిక స్థితిని కూడా ప్రత్యేక గుర్తుల ద్వారా నమోదు చేశారు. పురుషులు, మహిళలు, అవివాహితులు, వివాహితులు, వితంతువులకు వేర్వేరు గుర్తులను ఉపయోగించి సమాచారం సేకరించారు. దీంతో జనాభా గణాంకాలను వర్గీకరించడం సులభమైంది. చీటీల సేకరణ పూర్తయిన తర్వాత వాటిని వేరు చేసి లెక్కించడం ద్వారా ఖచ్చితమైన సమాచారం సిద్ధం చేశారు.చరిత్రకారుల వివరాల ప్రకారం ఈ విధానం జర్మనీలోని బవేరియన్ జనగణన నమూనా నుంచి ప్రేరణ పొందింది. అయితే హైదరాబాద్ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసి అమలు చేశారు. అప్పటి జనగణన కమిషనర్ మీర్జా మెహ్దీ ఖాన్ తన నివేదికలో ఈ విధానం వల్ల సమయం, ఖర్చు తగ్గడమే కాకుండా గణాంకాల ఖచ్చితత్వం కూడా పెరిగిందని పేర్కొన్నారు.ప్రస్తుతం డిజిటల్ యుగంలో జనగణన జరుగుతున్నప్పటికీ, 1901లోనే హైదరాబాద్‌లో అమలు చేసిన ఈ రంగుల చీటీల విధానం అప్పటి పాలనా వ్యవస్థ దూరదృష్టికి నిదర్శనంగా నిలిచింది. సాంకేతిక సదుపాయాలు లేని కాలంలోనే వినూత్న పద్ధతులతో జనాభా లెక్కలు సేకరించడం హైదరాబాద్ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.




# హైదరాబాద్ చేరుకున్న 'కేరళ శ్రీదేవి' - రోజూ రూ.4 వేల ఖర్చుతో అతిథి మర్యాదలు

డబీర్‌పురాలోని చారిత్రాత్మక బీబీకాఆలం(పీర్ల)లను చార్మినార్ ప్రధాన వీధుల్లో ఈ నెల 26వ తేదీన ఊరేగించనున్నారు. పది సంతాప దినాల సందర్భంగా నిర్వహించే బీబీకాఆలం ఊరేగింపునకు అవసరమైన ఏర్పాట్లను నిజాం ట్రస్టుతో పాటు షియా ముస్లిం అంజుమన్ బృందాలు, ఆషూర్‌ఖానా నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఊరేగింపులో పాల్గొనేందుకు కేరళ నుంచి ఆడ ఏనుగును సతీశ్ నేతృత్వంలో ఓల్డ్ సిటీకి తీసుకొచ్చి దారుల్ షిఫా 'కుడా' ఓల్డ్ జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఆవరణకు చేర్చారు.ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న అధికారులు : ఎమ్మెల్సీ మిర్జా రియాజుల్‌హసన్ అఫెండి, మాజీ కార్పొరేటర్ అలందార్ వాలా జాహీ హుస్సేన్‌ల బృందం శ్రీదేవికి (ఏనుగు) స్వాగతం పలికి ఆవాస ఏర్పాట్లను కల్పించారు. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో చల్లదనం కోసం ఏనుగుకు కూలర్ ఏర్పాటు చేశారు. ముందుగా బీబీఆలం నిర్వాహకులు, పోలీసులు చార్మినార్ ప్రధాన మార్గాల్లో ఈ నెల 20వ తేదీన ఏనుగుతో రిహార్సల్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని చార్మినార్ జోన్ పోలీసు అధికారులు వెల్లడించారు.

10 ఏళ్ల క్రితం వరకు బీబీకాఆలం ఊరేగింపునకు జూ అధికారులు ఏనుగును సమకూర్చే వారు. అయితే కేంద్ర ప్రభుత్వం 2017లో చేసిన చట్టం ప్రకారం జూలోని ఏనుగులను ఇందుకోసం వినియోగించరాదు. దీంతో నిర్వాహకులకు ఏనుగులను సమకూర్చుకోవడమనేది కష్ట సాధ్యంగా మారింది. గతేడాది కర్ణాటక రాష్ట్రానికి చెందిన 'లక్ష్మి' అనే ఏనుగును తీసుకొచ్చారు.

శ్రీదేవి ఏనుగు ప్రత్యేకతలు ఇవే :

ఎక్కడి నుంచి తీసుకొచ్చారు : కేరళ రాష్ట్రంలోని కోజికోడ్

వయసు : 34 ఏళ్లు

పేరు : శ్రీదేవి




నెహ్రూ జూపార్కు వెటర్నరీ అధికారులు ఏనుగు ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి పర్యవేక్షిస్తున్నారు.

ఆహారం : 260 కిలోల పచ్చిగడ్డి, 10 కిలోల చెరుకు, రాగి సంగటిని వినియోగిస్తారు. ఇందుకోసం రోజుకు రూ.4 వేల వరకు ఖర్చు అవుతుంది.

చార్మినార్ వద్ద బీబీ-కా-ఆలం చూసేందుకు ప్రజలు భారీ సంఖ్యలో వస్తుంటారు. డబీర్‌పురాలోని బీబీ-కా-ఆలం నుంచి ఊరేగింపు మొదలై అలీజ కోట్ల, చార్మినార్, గుల్జార్‌హౌజ్, పంజేశా, మీర్‌ఆలం మండి, దారుల్ శిఫ మీదుగా వెళ్లి చాదర్‌ఘాట్ వద్ద ముగిస్తుంది. మరోవైపు ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ప్రశాంత వాతావరణంలో ఊరేగింపు జరిగేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పెళ్లి పందిరిలో పేలిన పిస్టల్.. నచ్చిన పాట చేయలేదని డాన్సర్‌ను చంపేశారు..!





బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లాలో ఓ వివాహ వేడుకలో జరిగిన కాల్పుల ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆనందంగా సాగుతున్న పెళ్లి వేడుక ఒక్కసారిగా రక్తసిక్తంగా మారి, ఒక డాన్సర్ ప్రాణాలను బలిగొంది. కేవలం తమకు నచ్చిన పాటను ప్లే చేయలేదన్న కోపంతో కొందరు యువకులు వేదికపై ప్రదర్శన ఇస్తున్న డాన్సర్‌పై కాల్పులు జరపడంతో ఈ దారుణం చోటుచేసుకుంది.బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లాలో ఓ వివాహ వేడుకలో జరిగిన కాల్పుల ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆనందంగా సాగుతున్న పెళ్లి వేడుక ఒక్కసారిగా రక్తసిక్తంగా మారి, ఒక డాన్సర్ ప్రాణాలను బలిగొంది. కేవలం తమకు నచ్చిన పాటను ప్లే చేయలేదన్న కోపంతో కొందరు యువకులు వేదికపై ప్రదర్శన ఇస్తున్న డాన్సర్‌పై కాల్పులు జరపడంతో ఈ దారుణం చోటుచేసుకుంది.గోపాల్‌గంజ్ జిల్లా కటేయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పటోహ్వా-జమున్హా గ్రామంలో గురువారం (జూన్ 18) అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. మహేంద్ర కుష్వాహా ఇంట్లో వివాహ వేడుక సందర్భంగా ఆర్కెస్ట్రా, మ్యూజికల్ నైట్ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లా నుంచి వచ్చిన వివాహ బృందం పాల్గొంటుండగా, వేదికపై 32 ఏళ్ల సోను గౌర్ డాన్స్ చేస్తున్నారు.ఈ సమయంలో గ్రామానికి చెందిన కొందరు యువకులు తమకు ఇష్టమైన పాటను ప్లే చేయాలని పట్టుబట్టారు. ఆ పాటను వెంటనే పెట్టకపోవడంతో డాన్సర్‌తో వాగ్వాదానికి దిగారు. కొద్దిసేపటికే ఈ వివాదం ఘర్షణగా మారింది. ఆగ్రహానికి గురైన ఓ యువకుడు పిస్టల్‌తో సోను గౌర్ కడుపులో కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. కాల్పుల శబ్దంతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. వేడుకకు వచ్చిన మహిళలు, పిల్లలు ప్రాణభయంతో పరుగులు తీశారు. తీవ్రంగా గాయపడిన సోనును సమీప ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు థర్డ్ జెండర్ కమ్యూనిటీకి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. గత ఏడేళ్లుగా డ్యాన్స్ ప్రోగ్రామ్‌లలో పాల్గొంటూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తల్లిదండ్రుల మరణం తర్వాత ముగ్గురు పిల్లలు, తమ్ముడి బాధ్యతలను సోనే చూసుకుంటున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అతని మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గురు గుర్తుతెలియని యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఒక పాట విషయంలో మొదలైన చిన్న వివాదం ఓ కుటుంబానికి తీరని విషాదాన్ని మిగల్చడంతో స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కేవలం రూ.120 చెల్లిస్తే చాలు.. మొదటి గడప నుంచే శ్రీవారిని దర్శించుకోవచ్చు.. ఎలానో చూడండి..



తిరుమల శ్రీవారిని అతి దగ్గర నుంచి దర్శనం చేసుకోవాలనే కోరిక మీకు ఉందా.. అయితే టీటీడీ అద్భుత అవకాశం కల్పిస్తోంది. కేవలం రూ.120 చెల్లించడం ద్వారా మొదటి గడప నుంచే దర్శించుకోవచ్చు. అసలు ఈ విధానంలో దర్శనం ఎలా చేసుకోవాలనేది చూద్దాం. ౹అతీబమ్ఖుశ్రీఖ: కేవలం రూ.120 చెల్లిస్తే చాలు.. మొదటి గడప నుంచే శ్రీవారిని దర్శించుకోవచ్చు.. ఎలానో చూడండి..తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు రోజూ లక్షలాది మంది భక్తులు వెళుతుంటారు. స్వామివారి దర్శనం కోసం గంటలకొద్ది క్యూలైన్లలో వెయిట్ చేస్తూ ఉంటారు. స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ రకాల టికెట్లు అందుబాటులో ఉంటాయి. స్లాటెడ్ సర్వ దర్శనం, సర్వ దర్శనం, రూ.300 టికెట్లు, దివ్యదర్శనం, వీఐపీ బ్రేక్ దర్శనం లాంటి అనేక మార్గాలు ఉన్నాయి. ఇక శ్రీవాణి ట్రస్టుకు విరాళాలు ఇవ్వడం ద్వారా దర్శన అవకాశం కల్పిస్తారు. సాధారణ భక్తులు జయ, విజయ ద్వారం గుండా స్వామివారి దర్శనం చేసుకుంటారు. అదే విరాళం ఇచ్చినవారికి మొదటి గడప నుంచి దర్శనం చేసుకునే అవకాశం ఉంటుంది.

రూ.120తో మొదటి గడప దర్శనం

శ్రీవాణి ట్రస్టుకు రూ.10,500 విరాళంగా అందించాలి. రూ.10 వేలు ట్రస్ట్‌కు, రూ.500 దర్శనం టికెట్ కోసం తీసుకుంటారు. అయితే రూ.10,500 చెల్లించాల్సిన అవసరం లేకుండా కేవలం రూ.120తో మొదటి గడప నుంచే స్వామివారిని దర్శనం చేసుకోవచ్చు. ఎలక్ట్రానిక్ ఈ-డిప్ పద్ధతి ద్వారా స్వామివారిని దర్శించుకోవచ్చు. ప్రతీ నెలా 18 నుంచి 20వ తేదీ వరకు లక్కీ డిప్ ఆప్షన్ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. ఏ రోజున విడుదల అవుతాయనేది టీటీడీ ముందే ప్రకటిస్తుంది. ఆ రోజు టీటీడీ వెబ్ సైట్, యాప్‌లోకి వెళ్లి శ్రీవారి ఆర్జిత సేవ(ఎలక్ట్రానిక్ డిప్) ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం సెలక్ట్ అయిన వారికి మెస్సేజ్ వస్తుంది. రూ.120 రుసుం చెల్లిస్తే టికెట్ బుక్ అవుతుంది. ఏ రోజున టికెట్ బుక్ అయితే ఆ రోజు తిరుమల వెళ్లి దర్శనం చేసుకోవచ్చు. అయితే ముందు నెలల ముందే ఈ టికెట్లను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. జూన్ నెలలో డిప్ వేస్తే.. సెప్టెంబర్‌లో దర్శనం ఉంటుంది.

ఆఫ్‌లైన్‌లో కూడా..

ఇక ఆఫ్‌లైన్‌లో కూడా ఎలక్ట్రానిక్ డిప్ వేయవచ్చు. ఇందుకోసం తిరుమల కొండపై ఉండే సీఆర్ఓ ఆఫీస్ దగ్గరకు వెళ్లాలి. అక్కడ బుకింగ్ కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో ఎలక్ట్రానిక్ డిప్ వేయాలి. సెలక్ట్ అయితే మెస్సేజ్ వస్తుంది. పేమెంట్ చేసిన తర్వాత రోజు మొదటి గడప నుంచే స్వామివారిని దర్శించుకోవచ్చు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దగ్గర నుంచి చూడాలనే కోరిక చాలామందికి ఉంటుంది. అలాంటివారు ఈ మార్గాల ద్వారా చూడవచ్చు

# ఖరీఫ్ సాగుపై 'సూపర్ ఎల్‌నినో' పిడుగు- వానలు పడట్లేదా? నిపుణులు ఏం అంటున్నారు?




వర్షాలు కురవకపోవడానికి కారణం సూపర్ ఎల్‌నినో అని చెబుతున్న పర్యావరణవేత్తలు- మన దేశాన్నే కాకుండా యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేసిందని వివరణ- సూపర్ ఎల్‌నినో విషయంపై ఈటీవీ భారత్‌తో మాట్లాడిన నితిన్ సింఘ్వీ: దేశంలోకి ముందుగానే ప్రవేశించి రైతుల్లో ఆశలు నింపిన నైరుతి రుతుపవనాలు ఇప్పుడు ఆందోళనకు కారణమవుతున్నాయి. జూన్ 4వ తేదీన కేరళ తీరాన్ని తాకిన రుతుపవనాలు తొలి దశలో వేగంగా విస్తరించినప్పటికీ, ఆ తర్వాత వాటి కదలికలు దాదాపు పూర్తిగా నిలిచిపోయాయి. సాధారణంగా జూన్ మధ్య నాటికి దేశంలోని చాలా ప్రాంతాలను కవర్ చేయాల్సిన రుతుపవనాలు ఈసారి మధ్యలోనే స్తంభించడంతో దేశవ్యాప్తంగా వర్షపాత లోటు తీవ్రంగా పెరిగింది. ఇదే సమయంలో ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులు, బలహీనమైన సముద్ర గాలులు కలిసి రుతుపవనాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వాతావరణ నిపుణులు అంటున్నారు.

జూన్ 4న కేరళలోకి ప్రవేశించిన రుతుపవనాలు జూన్ 15 నాటికి దక్షిణాది రాష్ట్రాలు, ఈశాన్య భారతదేశంలోని పలు ప్రాంతాలను తాకాయి. అయితే ఆ తర్వాత ఒక్కసారిగా వాటి పురోగతి ఆగిపోయింది. జూన్ 1 నుంచి జూన్ 17 వరకు దేశవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే 38 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. దేశానికి అన్నపూర్ణగా భావించే మధ్య భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. అక్కడ ఏకంగా 62 శాతం వర్షపాత లోటు నమోదైంది.

రుతుపవనాల అరేబియా సముద్ర శాఖ జూన్ 8 నుంచి దాదాపు ఒకే ప్రాంతంలో నిలిచిపోగా, బంగాళాఖాతం శాఖ మాత్రమే కొద్దిపాటి చురుకుదనం ప్రదర్శిస్తోంది. శాటిలైట్ చిత్రాల ప్రకారం సముద్రాలపై మేఘాల సాంద్రత చాలా తక్కువగా ఉంది. జూన్ 23 వరకు కూడా రుతుపవనాల పురోగతిలో పెద్దగా మార్పు కనిపించే సూచనలు లేవని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా ఒకటి లేదా రెండు కారణాల వల్ల వర్షాలు ఆలస్యమవుతుంటాయి. కానీ ఈసారి ఏకకాలంలో ఐదు ప్రతికూల వాతావరణ అంశాలు ప్రభావం చూపుతుండటమే ఆందోళనకు కారణమవుతోంది.

రుతుపవనాలను అడ్డుకుంటున్న ఐదు కారణాలు

రుతుపవనాల బలహీనతకు ప్రధాన కారణంగా ఎల్‌నినోను నిపుణులు పేర్కొన్నారు పర్యావరణవేత్త నితిన్ సింఘ్వీ. ఆయన అభిప్రాయం ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ఏర్పడే ఈ వాతావరణ పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా వర్షపాత విధానాలను ప్రభావితం చేస్తుంది. అమెరికా వాతావరణ సంస్థలు ఇప్పటికే ఎల్‌నినో పరిస్థితులు బలపడుతున్నాయని ప్రకటించాయి. రెండో కారణం మాడెన్-జూలియన్ ఆసిలేషన్ (ఎంజేఓ) బలహీనంగా ఉండటం. ఉష్ణమండల ప్రాంతాల్లో మేఘాల ఏర్పాటుకు, వర్షాల కురిసేందుకు కీలకమైన ఈ వ్యవస్థ ప్రస్తుతం హిందూ మహాసముద్రానికి దూరంగా ఉండటంతో భారతదేశానికి పెద్దగా ప్రయోజనం కలగడం లేదు.

మూడో కారణం ఉత్తర భారతదేశంలో ఏర్పడిన బలమైన పశ్చిమ అలజడులు. వీటి కారణంగా పొడి గాలులు దక్షిణ దిశగా విస్తరించి తేమతో కూడిన గాలులను అడ్డుకుంటున్నాయి. దీంతో మేఘాలు ఏర్పడే ప్రక్రియ దెబ్బతింటోంది.

నాలుగో కారణం బలహీనమైన సోమాలి జెట్. సాధారణంగా హిందూ మహాసముద్రం నుంచి భారతదేశానికి భారీగా తేమను తీసుకొచ్చే ఈ గాలులు ఈసారి బలహీనంగా ఉండటంతో రుతుపవనాలకు అవసరమైన శక్తి అందడం లేదు.

ఐదో కారణం ఇండియన్ ఓషన్ డైపోల్ తటస్థ స్థితిలో ఉండటం. ఇది పాజిటివ్ దశలో ఉంటే భారతదేశంలో వర్షపాతం పెరగడానికి దోహదపడుతుంది. కానీ ప్రస్తుతం తటస్థంగా ఉండటంతో రుతుపవనాలకు అదనపు బలం లభించడం లేదు.

తేమ ఉంది- కానీ వర్షం లేదు!

దేశంలోకి తేమతో కూడిన గాలులు ప్రవేశిస్తున్నప్పటికీ వర్షాలు మాత్రం పడటం లేదని దీనికి ప్రధాన కారణం 'అట్మాస్ఫిరిక్ సబ్సిడెన్స్' అని పర్యావరణవేత్త నితిన్ సింఘ్వీ 'ఈటీవీ భారత్'తో చెప్పారు. "అంటే గాలి పైకి ఎగసి మేఘాలు ఏర్పడే బదులు కిందికి అణచివేస్తోంది. దీంతో మేఘాలు అభివృద్ధి చెందలేకపోతున్నాయి. అలాగే బంగాళాఖాతం నుంచి వచ్చే గాలులు, అరేబియా సముద్రం నుంచి వచ్చే గాలులు సరైన విధంగా కలవడం లేదు. దీనివల్ల రుతుపవన ద్రోణి ఆకారం కూడా మారిపోయింది. ఫలితంగా ఈశాన్య భారతదేశంలో మాత్రమే అక్కడక్కడా వర్షాలు పడుతుండగా, దేశంలోని ప్రధాన వ్యవసాయ ప్రాంతాలు పొడిగా మారుతున్నాయి" అని ఆయన తెలిపారు

సూపర్ ఎల్‌నినో లేదా గాడ్జిల్లా ఎల్‌నినో అంటే ఏమిటి?

ప్రస్తుతం ప్రపంచం మరో బలమైన ఎల్‌నినో దిశగా అడుగులు పడుతున్నాయని పర్యావరణవేత్త నితిన్ సింఘ్వీ ఈటీవీ భారత్‌కు చెప్పుకొచ్చారు. '2026-27 కాలంలో ఏర్పడే అవకాశం ఉన్న ఈ పరిస్థితిని కొందరు శాస్త్రవేత్తలు గాడ్జిల్లా ఎల్‌నినోగా అభివర్ణిస్తున్నారు. దీన్నే సూపర్ ఎల్‌నినో అంటారు. సాధారణంగా ఎల్‌నినో 2 నుంచి 7 సంవత్సరాల మధ్య వ్యవధిలో పునరావృతమవుతుంటుంది. అయితే కొన్ని సందర్భాల్లో ఇది అత్యంత బలంగా మారి ప్రపంచ వాతావరణ వ్యవస్థను కుదిపేస్తుంది' అని ఆయన అన్నారు.

చరిత్రను పరిశీలిస్తే 1976-78 మధ్య కాలంలో సంభవించిన బలమైన ఎల్‌నినో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర కరువు, ఆహార కొరత, వ్యాధులకు కారణమైంది. ఆ సమయంలో ప్రపంచ జనాభా తక్కువగా ఉన్నప్పటికీ కోట్లాది మంది ప్రభావితమయ్యారని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని ఫలితంగా భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా భారీ ప్రాణనష్టం జరిగింది. ఇప్పుడు ప్రపంచ జనాభా భారీగా పెరిగిన నేపథ్యంలో మరో సూపర్ ఎల్‌నినో వస్తే దాని ప్రభావం మరింత తీవ్రంగా ఉండొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

భారత్‌పై ఎలాంటి ప్రభావం?

భారత్ వంటి వ్యవసాయ ఆధారిత దేశాలు ఎల్‌నినో ప్రభావానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో అతివృష్టి, మరికొన్ని ప్రాంతాల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడవచ్చు. భారీ వరదలు, తుఫానులు, ఆకస్మిక వర్షాలు, నీటి కొరత వంటి సమస్యలు పెరగొచ్చు. 140 కోట్లకు పైగా జనాభా ఉన్న దేశంలో ఆహార భద్రత, తాగునీటి సరఫరా, వ్యవసాయ ఉత్పత్తిపై దీని ప్రభావం పడే అవకాశం ఉందని నితిన్ సింఘ్వీ హెచ్చరిస్తున్నారు.

రైతులు ఏం చేయాలి?

ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలను ధాన్యాగారాలుగా పరిగణిస్తారు. అక్కడ రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు భారత వాతావరణ శాఖ సూచనలను అనుసరించాలని నిపుణులు సూచిస్తున్నారు. వర్షాలపై స్పష్టత వచ్చే వరకు విత్తనాలు, ఎరువులు పెద్ద ఎత్తున వినియోగించకుండా జాగ్రత్త పడాలని చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ అంచనాలు కూడా చాలాసార్లు విఫలమవుతున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని హెచ్చరిస్తున్నారు.

"1850 నుంచి జరిగిన పారిశ్రామికీకరణ కారణంగా విడుదలైన గ్రీన్‌హౌస్ వాయువుల వల్ల ఉత్పన్నమైన అదనపు వేడిలో దాదాపు 90 శాతం భాగాన్ని సముద్రాలు గ్రహించాయి. సముద్రాలు వేడెక్కడం వల్ల మరింత తేమ వాతావరణంలోకి చేరుతుంది. ఎల్‌నినో పరిస్థితులు ఉన్నప్పుడు ఈ తేమ భారీ వర్షాలు లేదా తీవ్ర వాతావరణ ఘటనలకు దారితీయవచ్చు. అందుకే భవిష్యత్తులో వాతావరణ మార్పుల కారణంగా ఇలాంటి బలమైన ఎల్‌నినో ఘటనలు మరింత తరచుగా సంభవించే అవకాశం ఉంది"

-- పర్యావరణవేత్త నితిన్ సింఘ్వీ

ప్రభుత్వాలకు సూచనలు

భవిష్యత్తులో ఎదురయ్యే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేయాలని నితిన్ సింఘ్వీ సూచిస్తున్నారు. గ్రామస్థాయిలో సౌరశక్తితో నడిచే ఎయిర్ కండిషనింగ్ కమ్యూనిటీ హాళ్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అధిక ఉష్ణోగ్రతలు, తేమ కారణంగా కార్మికులు, పేద ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే వరదలు వచ్చే అవకాశాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయడం, తాగునీటి నిల్వలు, ఆహార భద్రత, విద్యుత్ బ్యాకపవంటి అంశాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. దీర్ఘకాలిక వేడి, తేమ కారణంగా దోమలు పెరిగి వ్యాధులు విస్తరించే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించారు.

అర్బన్ హీట్ ఐలాండ్‌గా మారుతున్న నగరాలు

కాంక్రీట్ భవనాలు, డాంబర్ రహదారులు పగటిపూట వేడిని పీల్చుకుని రాత్రి విడుదల చేయడం వల్ల నగరాలు అర్బన్ హీట్ ఐలాండ్‌లుగా మారుతున్నాయని నితిన్ సింఘ్వీ చెప్పారు. దీనికి పరిష్కారంగా నగరాల్లో పెద్ద ఎత్తున అర్బన్ ఫారెస్టులు అభివృద్ధి చేయాలని సూచించారు. మియావాకి పద్ధతిలో వేగంగా పెరిగే చెట్లను నాటడం ద్వారా నగర ఉష్ణోగ్రతలను 3 నుంచి 4 డిగ్రీల వరకు తగ్గించే అవకాశం ఉందన్నారు. రోడ్ల పక్కన ఏర్పాటు చేసిన కాంక్రీట్ షోల్డర్లు, పేవర్లను తొలగించి వర్షపు నీరు భూమిలోకి చొచ్చుకుపోయేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆశాజనక సంకేతాలు కూడా!

ప్రస్తుతం పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ జూన్ చివరి వారంలో రుతుపవనాలు మళ్లీ చురుకుగా మారే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మాడెన్-జూలియన్ ఆసిలేషన్ భారత్‌కు అనుకూల దశలోకి రావడం, క్రాస్- ఈక్వటోరియల్ గాలులు బలపడటం వల్ల పొడి వాతావరణం తగ్గి వర్షాలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే అప్పటి వరకు దేశవ్యాప్తంగా రైతులు, ప్రభుత్వ యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## ఫోన్ పేలో కొత్త రూల్.. ఇలా చేస్తే ప్రతీ మూడు నెలలకు రూ.100 ఫైన్..

ఫోన్ పే వాడేవారికి షాకింగ్ న్యూస్. ఫోన్ పే కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. వ్యాలెట్ నిర్వహణపై ఛార్జీలను విధించనుంది. ఫోన్ పే వ్యాలెట్లు వాడేవారికి ఇది అదనపు భారమని చెప్పవచ్చు. వ్యాలెట్లపై నిర్వహణ ఛార్జీలను వసూలు చేయనుంది. వీటి గురించి పూర్తి వివరాలు ఇలా..ఫోన్‌పే వాడుతున్నారా..? అయితే ఇది మీ కోసమే. ఫోన్‌పే వ్యాలెట్‌ను చాలామంది యాక్టివేట్ చేసుకుని ఉంటారు. ఈ వ్యాలెట్ యాక్టివ్ చేసుకోవడం ద్వారా మీకు బ్యాంక్ అకౌంట్ లేకపోయినా ట్రాన్సాక్షన్లు చేయవచ్చు. తక్కువ మొత్తం పరిమితి ట్రన్సాక్షన్లు వేగవంతంగా చేయవచ్చు. యూపీఐ పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకపోవడం వల్ల వేగంగా ట్రాన్సాక్షన్లు పూర్తి చేయవచ్చు. దీంతో చాలామంది ఫోన్‌పేలో వ్యాలెట్ ఆప్షన్ ఎనేబుల్ చేసుకుని ఉంటారు. ఇలాంటివారికి ఫోన్‌పే కొత్త నిబంధనలు విధించింది. ఫోన్‌పే వాలెట్‌ను యాక్టివేట్ చేశాక చాలామంది దానిని ఉయోగించరు. ఇలాంటివారికి ఫోన్‌పే జరిమానా విధించాలని నిర్ణయించింది.

ఛార్జి ఎంతంటే..?

మీరు చాలా రోజుల పాటు వ్యాలెట్ వాడకపోతే




ఇనాక్టివ్ అవుతుంది. దీంతో ఇలాంటివారి నుంచి నిర్వహణ ఛార్జీలు విధించాలని ఫోన్ పే నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు ఇలా ఛార్జీలు విధించే విధానం లేదు. ఇప్పుడు కొత్తగా ఈ నిబంధనలను ఫోన్‌పే తీసుకొచ్చింది. ఇకపై ప్రతి మూడు నెలలకు రూ.100 (జీఎస్టీతో కలిపి) రుసుము విధించనుంది. దీనికి సంబంధించి వినియోగదారులను ఫోనో పే అలర్ట్ చేస్తోంది. ఈ మేరకు తమ కస్టమర్లకు నోటిఫికేషన్లు పంపిస్తోంది. వాలెట్ బ్యాలెన్స్ రూ.100 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే ఫోన్‌పే నేరుగా రుసుంలను తీసుకుంటుంది. రూ.100 కంటే తక్కువగా ఉంటే అందుబాటులో ఉన్న అమౌంట్‌ను కట్ చేసుకుంటుంది. ఈ రుసుంలు పడకుండా ఉండాలంటే ఏడాదిలో పలుమార్లు వ్యాలెట్‌ను ఉపయోగించాలి. వ్యాలెట్ ద్వారా చెల్లింపులు చేయడం, నగదు బదిలీ చేయడం లాంటివి చేయాలి.

ఎన్ని రోజుల తర్వాత ఇనాక్టివ్ అవుతుంది..?

వినియోగదారుడు తమ ఫోన్‌పే వాలెట్ ద్వారా వరుసగా 365 రోజుల పాటు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు చేయకపోతే వాలెట్ ఇనాక్టివ్ అవుతుంది. అటువంటి వాలెట్‌లకు కంపెనీ ప్రతి మూడు నెలలకు రూ.100 జరిమానా విధిస్తుంది. వాలెట్ నిష్క్రియా నిర్వహణ రుసుముల కింద వీటిని వసూలు చేస్తుంది. ఇనాక్టివ్ ఖాతాలను నిర్వహించేందుకు అదనపు వనరులను వినియోగిస్తుంది. అందుకే అటువంటి వాలెట్లపై నిర్వహణ ఛార్జీని విధించాలని నిర్ణయించింది.

## 4 కేటగిరీలు - 318 పనులు : వీబీ జీరాంజీ

### జాబితా విడుదల చేసిన కేంద్రం



: జులై నెల 1 నుంచి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్(వీబీ-జీ రాం జీ) ప్రారంభం కానుంది. ఈ పథకంలో గ్రామీణ జీవనోపాధి, జల సంరక్షణ, మౌలిక వసతులు, విపత్తు నిర్వహణ కేటగిరీల్లో 318 పనులు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గురువారం దానికి సంబంధించిన పనుల జాబితాను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వీబీ-జీ రాం జీ పథకం అమలుకు ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసి, నిధులను కేటాయించింది.

ప్రస్తుతం నడుస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోనూ వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలు, సహజ వనరుల నిర్వహణ, వ్యక్తిగత లబ్ధిదారుల పనులు, గ్రామీణ మౌలిక సదుపాయాలు వంటివి నాలుగు కేటగిరీల్లో 266 పనులు ఉండేవి. తాజాగా జీరాంజీలో మౌలిక సదుపాయాలు కాకుండా మిగిలిన మూడింటిని మార్చేశారు.

జల సంరక్షణలో ఈ పనులు చేయాలి : జల సంరక్షణలో చెక్‌డ్యామ్‌లు, కాలువలు, గల్లీప్లగ్‌లు, భూగర్భ డైక్‌ల నిర్మాణం, వర్షపు నీటి కాలువల మరమ్మతులు, చెరువులు, నిర్వహణ, ఇంకుడు గుంతలు, రీఛార్జీ షాఫ్టులు, బావులు, రీఛార్జి పిట్లు మొదలైన నీటి సంరక్షణ కట్టడాల నిర్మాణం లేదా పునరుద్ధరణ, సాగునీటి బావులు, సూక్ష్మ - సాగునీటి కాలువలు మరమ్మతులు, నిర్వహణ, స్ప్రింక్లర్ సాగునీటి వ్యవస్థ ఏర్పాటు, బంజరు భూముల్లో మొక్కల పెంపకం, అటవీకరణ, భవనాలపై వర్షపు నీటి సంరక్షణ పనులు.

గ్రామాల్లో ఏ పనులు చేయాలంటే? : గ్రామీణ మౌలిక సదుపాయాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ, సామాజిక భవనాలు, క్రీడా మైదానాలు, ఆరోగ్య కేంద్రాలు, పశువైద్య కేంద్రాలు, మార్కెట్ యార్డులు, శ్మశాన వాటికలు, సంతలు, గ్రంథాలయాలు, కల్యాణ మండపాలు, పాఠశాలల అదనపు గదులు, ప్రయోగశాలలు, వ్యాయామశాలలు, ప్రజా శౌచాలయాలు, వంట గదులు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు, రోడ్లు, కల్వర్టుల నిర్మాణ పనులు, ప్రహరీలు.

జీవనోపాధిలో భాగంగా ఈ పనులు : భూమి అభివృద్ధి, రాతిగట్లు, పండ్ల తోటల పెంపకం, సంరక్షణ పనులు, పశువులు, మేకలు, పట్టు పరిశ్రమ, చేపల చెరువులు, కల్లాలు, చేపలు ఎండబెట్టే ప్లాట్‌ఫారాలు, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, శుద్ధికేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ హస్తకళల శిక్షణ కేంద్రాలు, కుటీర పరిశ్రమ వసతుల నిర్మాణాల పనులు.

విపత్తుల నిర్వహణలో పనులు ఇవే : విపత్తుల నిర్వహణలో భాగంగా వరద రక్షణ గోడలు, మరమ్మతులు, గట్ల నిర్మాణం, కొండ చరియలు, విరిగిపడకుండా నివారించే పనులు, విపత్తుల అనంతరం పునరావాస పనులు, నేల స్థిరీకరణ, గ్రామీణ రోడ్లు, సామాజిక ఆస్తుల పునరుద్ధరణ, అడవుల్లో మంటల నివారణ, మొక్కల పెంపకం, అగ్నిమాపక పరికరాల నిల్వ కేంద్రాల నిర్మాణం, అటవీ జంతువులు, పక్షుల సంరక్షణ కేంద్రాల పునరుద్ధరణ పనులు.

జీరాంజీపై కేంద్రానికి సీతక్క నిరసన లేఖ : జులై 1 నుంచి అమల్లోకి రానున్న జీరాంజీ పథకంపై కేంద్రానికి అధికారికంగా లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను లేఖ ద్వారా తెలియజేయాలని ప్రజాభవన్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కొత్త చట్టంలో వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధి పనులకు విరామం ఇవ్వాలని నిబంధన సరికాదని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు.'పంటల సీజన్‌లోనే రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అదే సమయంలో వనమహోత్సవం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు ఉపాధి హామీ ద్వారా చేపడతాం. 60 రోజుల విరామంతో మొక్కలు నాటే ప్రక్రియ నిలిచిపోతోంది. అది కేంద్రం చేపట్టిన హరితభారత లక్ష్యానికి విరుద్ధం. ఈ విరామం వల్ల ఆదివాసీలు, కొండ ప్రాంతాల్లో నివసించే వారి ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి.' అని సీతక్క తెలిపారు.

## పిల్లలతో కన్నతండ్రి దుశ్చర్య- భార్యకు గుండు గీయించి- ఆపై మూత్రం తాగించి!



: భార్య మీద అనుమానం పెంచుకున్న ఓ భర్త ఆమె పట్ల అత్యంత దారుణంగా ప్రవర్తించాడు. బలవంతంగా ఆమెకు గుండు గీయించి, ఆపై ముఖానికి మసి పూశాడు. అంతటితో ఆగకుండా ఆమెపై పిల్లలతో మూత్రం పోయించి, అదే మూత్రాన్ని ఆమెతో బలవంతంగా తాగించే అమానుష చర్యకు పాల్పడ్డాడు. జూన్14న చత్తీస్‌గఢ్‌లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,పట్నా పోలీస్ స్టేషన్ పరిధిలోని కట్కోనా పండోపారా గ్రామంలో ఈ ఘటన జరిగింది. భర్తతో విభేదాల కారణంగా బాధితురాలు ఏడాదికాలంగా ఆయనకు దూరంగా ఉంటోంది. ఈ క్రమంలో తన బంధువుల ఇంట్లో నివసిస్తోంది. అయితే, జూన్ 14 భర్త తన దగ్గరికి వచ్చి గొడవ పడ్డాడు. ఇద్దరి మధ్య వివాదం కాస్త ముదరడంతో, నిందితుడు తీవ్ర ఆగ్రహావేషానికి లోనయ్యాడు. ఈ క్రమంలో భర్త, తన చేతులు, కాళ్లు కట్టివేసి దాడి చేశాడని బాధితురాలు ఆరోపించింది. అనంతరం బలవంతంగా గుండు చేయించి, ముఖానికి మసి పూశాడని తెలిపింది. మొదట తమ పిల్లలతో మూత్రం పోయించి, ఆ తర్వాత ఆ మూత్రాన్ని తాగమని బలవంతం చేశాడని కూడా బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

అయితే, ఘటన అనంతరం తనపై జరిగిన దాడి గురించి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం, ఈటీవీ భారత్ ఈ వార్తకు విస్తృత ప్రచారం కల్పించడంతో పోలీసులు స్పందించి నిందితుడిని అరెస్టు చేశారు. అలాగే ఈ ఘటనకు సంబంధించిన ఒక వీడియో బయటకు రావడంతో, పోలీసులు ఈ కేసులో మరింత కఠినమైన అభియోగాలను కూడా చేర్చారు."నిందితుడి భార్య 11 నెలలుగా అతడి నుంచి వేరుగా ఉంటోంది. ఈ సమయంలో నిందితుడు ఆమె బంధువు ఇంటికి వెళ్లి, ఆమెపై దాడి చేసి, బలవంతంగా మూత్రం తాగించడానికి ప్రయత్నించే అమానుష చర్యకు పాల్పడ్డాడు. ఈ విషయంపై కేసు నమోదు చేశాం. నిందితుడిని జూన్ 18 రాత్రి అరెస్టు చేశాం" అని పట్నా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ ప్రమోద్ పాండే పేర్కొన్నారు. మరోవైపు, నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌పై జైలుకు తరలించామని పోలీసులు తెలిపారు. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

కర్ణాటకలోనూ ఇలాంటి ఘటనే

గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. భార్య అందంగా ఉందని, ఎవరూ ఆమెను చూడవద్దని భావించిన భర్త తీవ్ర దుశ్చర్యకు పాల్పడ్డాడు. రేజర్ బ్లేడ్‌తో ఆమెకు గుండు చేశాడు. ఈ ఘటన గత నెల ఫిబ్రవరిలో కర్ణాటకలో జరిగింది.పోలీసులు కథనం ప్రకారం, బాగల్‌కోట జిల్లాలో తొదలబాగికి చెందిన ఉమేశ్ (31), లక్ష్మీబాయి (26) భార్యాభర్తలు నివాసం ఉంటున్నారు. భార్య శిరోజాలు పొడవుగా ఉన్నాయని, ఆమె పూలతో అలంకరించుకుంటూ యువకులను ఆకట్టుకుంటోందని ఆమెపై అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలో ఒక రోజు రాత్రి మద్యం సేవించి వచ్చి భార్యతో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది. తీవ్ర ఆగ్రహావేశానికి గురైన భర్త, భార్య శిరోజాలను రేజర్‌తో గీసేసి గుండు చేశాడు. స్థానికుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితుడు ఉమేశ్‌ను అరెస్టు చేశారు. అయితే, తమ ఫిర్యాదులో జనవరి 31న దాడి జరిగిందని, గుండు చేశారని భాదితురాలు పేర్కొన్నట్లుగా పోలీసులు తెలిపారు. వరకట్నం వేధింపులు లేదా గతంలో గృహ హింస

# ఖాళీ మందుల ప్యాకెట్లను పొరపాటున కూడా పారేయకండి..




ఇంట్లో వాడేసిన ఖాళీ మందుల ప్యాకెట్లను (టాబ్లెట్ స్ట్రిప్స్) సాధారణంగా పనికిరాని చెత్తగా భావించి బయట పారేస్తుంటాము. అయితే అల్యూమినియం , ప్లాస్టిక్ కలయికతో గరుగ్గా ఉండే ఈ ఖాళీ కవర్లకు వంటింటి పనులను నిమిషాల్లో సులభతరం చేసే అనేక అద్భుత ఉపయోగాలు ఉన్నాయి. మొండి మరకలున్న పాత్రలను తోమడం, గ్యాస్ స్టవ్ మూలలను శుభ్రం చేయడం, మొద్దుబారిన కత్తెరలకు పదును పెట్టడం , చిన్న విత్తనాలను భద్రపరచడం వంటి ఎన్నో పనులకు ఈ ఖాళీ ప్యాకెట్లు చక్కగా ఉపయోగపడతాయి. ఖఠ్చ్వ్రవఅ ఝఎఎం: ఖాళీ మందుల ప్యాకెట్లను పొరపాటున కూడా పారేయకండి.. వీటితో వంటింటి పనులు ఎంత సులభమవుతాయో తెలుసా!మనకు లేదా ఇంట్లో ఎవరికైనా అనారోగ్యం చేసినప్పుడు డాక్టర్లు రాసిచ్చిన మాత్రలను వాడుతుంటాము. మందులు అయిపోగానే ఆ ఖాళీ ప్యాకెట్లను ఏమాత్రం ఆలోచించకుండా చెత్తబుట్టలో పడేయడం మనందరికీ ఉన్న అలవాటు. కానీ, పనికిరాని వ్యర్థాలుగా భావించే ఈ బ్లిస్టర్ ప్యాకెట్ల వెనుక ఎన్నో స్మార్ట్ హోం హ్యాక్స్ దాగి ఉన్నాయి. ఇవి మీ రోజువారీ గృహ పనులను చాలా వేగంగా పూర్తి చేయడానికి తోడ్పడతాయి. మాడిపోయిన పాత్రల నుండి గ్యాస్ స్టవ్ ఇరుకైన మూలల వరకు, పదును తగ్గిన కత్తెరల నుండి గార్డెనింగ్ విత్తనాల నిల్వ వరకు ఇవి ఎలా ఉపయోగపడతాయో చూద్దాం.

ఖాళీ మందుల ప్యాకెట్లతో చేసుకోగల 5 అద్భుత పనులు పాత్రల మొండి మరకలకు శాశ్వత పరిష్కారం: వంట చేసేటప్పుడు కొన్నిసార్లు గిన్నెలు అడుగుభాగం మాడిపోయి నల్లగా మారుతుంటాయి. సాధారణ స్క్రబ్బర్లతో తోమినా ఈ మొండి మరకలు అంత త్వరగా వదలవు. అటువంటి సందర్భాలలో ఖాళీగా ఉన్న ఒక మందుల ప్యాకెట్‌ను చిన్న ముక్కలుగా కత్తిరించి, దానితో ఆ మాడిన ప్రదేశంలో రుద్దాలి. ఈ ప్యాకెట్ల గరుకైన అల్యూమినియం ఉపరితలం పాత్రలకు పట్టిన నలుపును , పేరుకుపోయిన మురికిని చాలా సులభంగా, తక్కువ శ్రమతో వదిలిస్తుంది.ఇరుకైన ప్రదేశాల క్లీనింగ్: గ్యాస్ స్టవ్ బర్నర్ల చుట్టూ, మిక్సర్ జార్ల అడుగు భాగంలో లేదా కిచెన్ సింక్ మూలల్లో మురికి ఎక్కువగా చేరుతుంది. అక్కడికి మన చేతులు లేదా సాధారణ స్క్రబ్బర్లు సరిగ్గా చేరలేవు. మందుల ప్యాకెట్ల సన్నని , పదునైన ప్లాస్టిక్ అంచులు ఈ ఇరుకైన ప్రదేశాల్లోకి సులభంగా దూసుకుపోతాయి. వాటితో గీకడం ద్వారా మూలల్లో దాగి ఉన్న జిడ్డును వేగంగా క్లీన్ చేయవచ్చు.

కత్తెరలు, నెయిల్ క్లిప్పర్లకు పదును పెట్టడం: ఇంట్లో బట్టలు కత్తిరించే కత్తెరలు లేదా గోళ్లు తీసే నెయిల్ కట్టర్లు చాలా రోజులు వాడటం వల్ల మొద్దుబారిపోతుంటాయి. వాటిని తిరిగి పదును పెట్టడానికి ఒక సులభమైన మార్గం ఉంది. ఒక పాత ఖాళీ మందుల ప్యాకెట్‌ను తీసుకుని ఆ మొద్దుబారిన కత్తెరతో పదేపదే చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించాలి. ఇలా కొన్ని సెకన్ల పాటు కత్తిరించడం వల్ల ఆ ఘర్షణకు కత్తెర బ్లేడ్‌లు మళ్లీ పాతవాటిలా పదునుగా మారుతాయి.మిక్సర్ బ్లేడ్లను పదును చేయడం: మిక్సర్ జార్ లోపలి బ్లేడ్ల పదును తగ్గినప్పుడు కూడా ఈ ట్రిక్ ఉపయోగపడుతుంది. ఖాళీ మందుల ప్యాకెట్లను చిన్న ముక్కలుగా కట్ చేసి జార్ లోపల వేయాలి. ఆపై మిక్సీని కొన్ని సెకన్ల పాటు తిప్పడం వల్ల బ్లేడ్లు పదునవుతాయని గృహిణులు చెబుతుంటారు. అయితే, ఈ పద్ధతిని పాటించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి , మిక్సీ వేసిన తర్వాత ఆ ప్లాస్టిక్ రేకులు ఆహారంలో కలవకుండా జార్‌ను సబ్బు నీటితో క్షుణ్ణంగా కడగడం మర్చిపోకూడదు.చిన్న విత్తనాల భద్రత: గార్డెనింగ్ లేదా మొక్కలు పెంచడంపై ఆసక్తి ఉన్నవారికి ఇవి ఒక మినీ స్టోరేజ్ బాక్సుల్లా పనిచేస్తాయి. టాబ్లెట్లు ఉండే ఆ చిన్న రంధ్రాలలో పూల లేదా కూరగాయల చిన్న విత్తనాలను ఉంచి, పైన ప్లాస్టర్ వేసి భద్రపరచవచ్చు. దీనివల్ల విత్తనాలకు గాలి, తేమ లేదా ధూళి తగలకుండా నాణ్యత చెడకుండా ఉంటుంది. నాటడానికి అవసరమైనప్పుడు వాటిని సురక్షితంగా వాడుకోవచ్చు.ఇవే కాకుండా, ఈ రంగురంగుల , విభిన్న ఆకారాలలో ఉండే ఖాళీ ప్యాకెట్లను పిల్లల స్కూల్ ప్రాజెక్టులకు, క్రాఫ్ట్ వస్తువుల తయారీకి లేదా ఇంటి అలంకరణ వస్తువులను సృజనాత్మకంగా రూపొందించడానికి కూడా ఉపయోగించవచ్చు. కాబట్టి వచ్చేసారి ఇంట్లో మాత్రల కవర్లు ఖాళీ కాగానే వాటిని చెత్తలో పారేయకుండా పక్కన పెట్టుకుని, ఈ చిన్న చిన్న చిట్కాలతో మీ డబ్బును, సమయాన్ని ఆదా చేసుకోండి.

# వానాకాలంలో రోజూ అల్ల నేరేడు పండ్లు తింటే శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా..?

వానాకాలంలో రోజూ అల్ల నేరేడు పండ్లు తింటే శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా..?
మారుతున్న జీవనశైలి కారణంగా ఇంట్లో ఒకరికైనా షుగర్ వ్యాధి ఉండటం సర్వసాధారణం అయిపోయింది. అయితే బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరిగిపోతున్నాయని టెన్షన్ పడుతున్నారా? మందులతో పాటు సహజంగా దాన్ని అదుపులో ఉంచే కిటుకు మీకోసం.. డయాబెటిస్ బాధితులకు నేరేడు పండు ఒక సంజీవని లాంటిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆ నల్లటి పండులో బ్లడ్ షుగర్‌ను కరిగించే ఆ సీక్రెట్ ఏంటో తెలుసుకుందాం..ప్రస్తుత కాలంలో ప్రపంచవ్యాప్తంగా వయసుతో సంబంధం లేకుండా మిలియన్ల మందిని వేధిస్తున్న అతిపెద్ద ఆరోగ్య సమస్య షుగర్. ఒక్కసారి ఈ వ్యాధి బారిన పడితే జీవితాంతం ఆహార నియమాలు పాటించక తప్పదు. అయితే బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను అదుపులో ఉంచుకోవడానికి ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన పండ్లలో నేరేడు పండు మొదటి వరుసలో ఉంటుంది. ముదురు ఊదా రంగులో, తీపి, వగరు కలగలిసిన ప్రత్యేకమైన రుచితో ఉండే ఈ పండులో డయాబెటిస్‌ను నియంత్రించే బోలెడన్ని పోషకాలు దాగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

బ్లడ్ షుగర్‌ను సమతుల్యం చేసే సహజ గుణం

నేరేడు పండ్లలో ఉండే కొన్ని రకాల సహజ రసాయన సమ్మేళనాలు శరీరంలో చక్కెర శోషణ వేగాన్ని తగ్గిస్తాయి. దీనివల్ల మనం ఆహారం తిన్న తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఒక్కసారిగా పెరిగిపోకుండా అదుపులో ఉంటాయి. అంతేకాకుండా ఇది శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తిని, దాని పనితీరును మెరుగుపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. అందుకే మధుమేహ బాధితులు తమ డైట్ ప్లాన్‌లో నేరేడు పండ్లను మితంగా చేర్చుకోవడం చాలా మంచిది.

యాంటీ ఆక్సిడెంట్ల పవర్‌హౌస్

నేరేడు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు చాలా ఎక్కువ మోతాదులో ఉంటాయి. ఇవి శరీరంలో ఏర్పడే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి, కణాలను దెబ్బతినకుండా రక్షిస్తాయి. సాధారణంగా డయాబెటిస్ ఉన్నవారికి భవిష్యత్తులో గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. నేరేడు పండ్లలోని యాంటీ ఆక్సిడెంట్లు ఆయా అవయవాల చుట్టూ రక్షణ కవచంలా పనిచేసి, కాంప్లికేషన్స్ రాకుండా చూస్తాయి.

జీర్ణక్రియ ఉ బరువు నియంత్రణ

నార్మల్ పండ్లతో పోలిస్తే నేరేడు పండ్లలో పీచుపదార్థం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను చురుగ్గా మార్చడమే కాకుండా తిన్న తర్వాత ఎక్కువ సేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీనివల్ల పదే పదే ఆకలి వేయడం తగ్గుతుంది. మధుమేహాన్ని అదుపులో ఉంచడానికి శరీర బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడం చాలా ముఖ్యం కాబట్టి ఈ పండు బరువు తగ్గడానికి కూడా పరోక్షంగా ఎంతో హెల్ప్ అవుతుంది.

వైద్యుల ముఖ్య గమనిక



నేరేడు పండు డయాబెటిస్‌కు ఎంతో మేలు చేసినప్పటికీ.. దీనిని కేవలం ఒక ఆరోగ్యకరమైన ఆహారంగానే చూడాలి తప్ప, డాక్టర్లు ఇచ్చిన మందులకు ప్రత్యామ్నాయంగా భావించకూడదు. ప్రతి ఒక్కరి శరీర తత్వం వేరుగా ఉంటుంది కాబట్టి ఇప్పటికే డయాబెటిస్ మందులు వాడుతున్న వారు తమ వైద్యుల లేదా డైటీషియన్ల సలహా మేరకు సరైన మోతాదులో దీనిని తీసుకోవడం మంచిది. క్రమం తప్పకుండా వ్యాయామం, సరైన జీవనశైలితో పాటు నేరేడు పండును తింటే షుగర్ వ్యాధికి సులభంగా చెక్ పెట్టవచ్చు.

# అన్నం తిన్న వెంటనే ఎందుకు నిద్ర వస్తుంది..? మెదడులో జరిగే ఆ రహస్యం తెలిస్తే అవాక్కవ్వాల్సిందే..

అన్నం తిన్న వెంటనే ఎందుకు నిద్ర వస్తుంది..? మెదడులో జరిగే ఆ రహస్యం తెలిస్తే అవాక్కవ్వాల్సిందే..
మధ్యాహ్నం పూట కడుపునిండా అన్నం తినగానే ఒళ్లంతా బద్ధకంగా మారి కళ్లు మూతలు పడుతున్నాయా? ఆఫీసుల్లో కునుకు తీస్తూ బాస్‌కు దొరికిపోతున్నారా? అయితే అస్సలు కంగారు పడకండి.. ఇది మీ బద్ధకం కాదు.. అన్నం తిన్న తర్వాత మీ మెదడులో జరిగే ఒక అద్భుతమైన కెమికల్ లోడింగ్. అసలు అన్నానికి, నిద్రకు ఉన్న లింక్ ఏంటో తెలుసుకుందాం..
భారతీయులలో చాలా మందికి మధ్యాహ్నం పూట వేడివేడిగా అన్నం తింటే గానీ తృప్తిగా ఉండదు. అయితే అన్నం తిన్న ఒక అరగంటకే కనురెప్పలు బరువెక్కడం, ఒళ్లంతా బద్ధకంగా మారి నిద్ర ముంచుకురావడం మనలో చాలా మంది రోజువారీ అనుభవమే. కొందరైతే దీనిని బద్ధకం అనుకుంటారు. మరికొందరు ఆఫీసుల్లో సీట్లలోనే కునుకు తీస్తూ ఇబ్బంది పడుతుంటారు. కానీ అన్నం తిన్న తర్వాత నిద్ర రావడానికి బద్ధకం కారణం కాదు.. దీని వెనుక ఒక పక్కా మానవ శరీర సైన్స్ దాగి ఉందని శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు చెబుతున్నారు. అన్నంలో కార్బోహైడ్రేట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. మనం అన్నం తిన్నప్పుడు శరీరం ఆ కార్బోహైడ్రేట్లను బ్రేక్ డౌన్ చేసి గ్లూకోజ్‌గా మారుస్తుంది. ఈ ప్రక్రియలో శరీరంలో ఇన్సులిన్ స్థాయిలు పెరుగుతాయి. ఈ ఇన్సులిన్ ప్రభావం వల్ల ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం మెదడుకు చేరుకుంటుంది. మెదడు ఈ ట్రిప్టోఫాన్‌ను ఉపయోగించి సెరోటోనిన్, ఆ తర్వాత మెలటోనిన్‌లను ఉత్పత్తి చేస్తుంది. ఈ మెలటోనిన్ హార్మోన్ విడుదల కావడం వల్లే మనకు అన్నం తినగానే నిద్ర ముంచుకొస్తుంది.

జీర్ణక్రియ వైపు మళ్లే రక్తప్రసరణ

మనం భారీగా భోజనం చేసినప్పుడు, ఆ ఆహారాన్ని అరిగించడానికి జీర్ణవ్యవస్థ చాలా ఎక్కువ కష్టపడాల్సి ఉంటుంది. దీనికోసం శరీరంలోని రక్తప్రసరణ అధిక భాగం జీర్ణకోశం వైపు మళ్లుతుంది. ఫలితంగా మెదడుకు, శరీరంలోని ఇతర భాగాలకు రక్తప్రసరణ, ఆక్సిజన్ సరఫరా తాత్కాలికంగా కొద్దిగా తగ్గుతుంది. ఇది శరీరంలో ఎనర్జీ లెవెల్స్ తగ్గిన భావనను కలిగించి, నిద్రపోయేలా చేస్తుంది.

హై గ్లైసిమిక్ ఇండెక్స్

సాధారణ వైట్ రైస్‌కు గ్లైసిమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అంటే ఇది తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలను చాలా వేగంగా పెంచుతుంది. అలా షుగర్ లెవెల్స్ ఒక్కసారిగా పెరిగి, ఆ తర్వాత అంతే వేగంగా పడిపోతాయి. ఈ షుగర్ క్రాష్ జరిగినప్పుడు శరీరం తీవ్రమైన అలసటకు గురై, తక్షణ విశ్రాంతిని లేదా నిద్రను కోరుకుంటుంది.

మధ్యాహ్నపు నిద్రమత్తు వదలాలంటే ఏం చేయాలి?

ఆఫీసుల్లో లేదా పనివేళల్లో ఈ నిద్రమత్తు ఇబ్బంది పెట్టకుండా ఉండాలంటే నిపుణులు కొన్ని సింపుల్ టిప్స్ చెబుతున్నారు..అన్నం పరిమాణం తగ్గించండి: మధ్యాహ్నం పూట ప్లేట్ నిండా అన్నం తినే రకం అయితే, ఆ క్వాంటిటీని కాస్త తగ్గించి.. అందుల కూరలు, పప్పు, సలాడ్స్ లేదా ప్రోటీన్ ఎక్కువగా ఉండేలా చూసుకోండి.బ్రౌన్ రైస్ ప్రిఫర్ చేయండి: వైట్ రైస్‌కు బదులుగా బ్రౌన్ రైస్ లేదా మినుములు, జొన్నలు వంటి తృణధాన్యాలు తీసుకుంటే షుగర్ లెవెల్స్ ఒకేసారి పెరగవు.చిన్న వాక్: భోజనం చేసిన వెంటనే సీట్లో కూర్చోకుండా లేదా పడుకోకుండా.. ఒక 5 నుండి 10 నిమిషాల పాటు లైట్‌గా నడవండి. ఇది జీర్ణక్రియను వేగవంతం చేసి నిద్రమత్తును వదిలిస్తుంది.

# కట్టర్ హిందూ.. అప్పట్లోనే రుణమాఫీ చేసిన ప్రధానమంత్రి!




కట్టర్ హిందూ.. నిజాం రాజుకు ప్రాణస్నేహితుడు! ది హీరో ఆఫ్ మూసీ ఫ్లడ్స్.. ఎవరో తెలుసా? మహారాజా సర్ కిషన్ పెర్షాద్ హైదరాబాద్ సంస్థానానికి రెండుసార్లు ప్రధానమంత్రిగా సేవలు అందించిన గొప్ప రాజనీతిజ్ఞుడు, కవి. ఆయన గంగా–జమునీ తెహజీబ్‌కు ప్రతీకగా నిలిచారు. 1908 మూసీ నది వరదల సమయంలో ప్రజల హీరోగా, సంస్కరణలతో రాష్ట్రాభివృద్ధికి కృషి చేశారు. దాతృత్వం, మత సామరస్యం ఆయన జీవితానికి నిదర్శనం.ఏడుగురు భార్యలు, పదుల సంఖ్యలో పిల్లలు ఉన్న వ్యక్తి అని ఆయన గురించి తక్కువ అంచనా వేయకండి.. ఆయన గొప్ప రాజనీతజ్ఞుడు, తత్వవేత్త, కవి.. అంతకంటే మించి రెండు సార్లు హైదరాబాద్ సంస్థానానికి ప్రధాన మంత్రిగా సేవలు అందించారు. ఆయనే మహారాజా సర్ కిషన్ షెర్షాద్. హైదరాబాద్ చరిత్రలో కిషన్ పెర్షాద్ పేరు అద్భుతమైన నాయకత్వం, అంతులేని దయ, సాంస్కృతిక సామరస్యానికి పర్యాయపదంగా నిలుస్తుంది. ప్రజల మహారాజుగా ప్రశంసలు అందుకున్న ఆయన, ఆరవ నిజాం మహబూబ్ అలీ ఖాన్‌కు బాల్య మిత్రుడిగా, తరువాత ప్రపంచంలోని అత్యంత సంపన్న రాజ్యానికి రెండుసార్లు ప్రధానమంత్రిగా సేవలు అందించిన ఘనత కలిగి ఉన్నారు. కిషన్ పర్షాద్ జీవితం నిజమైన గంగా–జమునీ తెహజీబ్కు జీవన సాక్ష్యంగా నిలిచింది.

ఆయన బాల్యంలో నిజాంతో కలిసి సాలార్ జంగ్ × పర్యవేక్షణలో విద్యాభ్యాసం చేశారు, ఇది వారికి బలమైన బంధాన్ని ఏర్పరిచింది. రాజకీయాలతో పాటు, ఆయన పర్షియన్ సాహిత్యం, ఉర్దూ కవిత్వం, సంస్కృతం, సూఫీ తత్వశాస్త్రంలో లోతైన జ్ఞానాన్ని సంపాదించారు. ఈ విభిన్నమైన విద్యా నేపథ్యమే ఆయనను భవిష్యత్తులో సమర్ధవంతమైన, పరిణతి చెందిన నాయకుడిగా తీర్చిదిద్దింది.

ప్రధానమంత్రిగా కిషన్ పర్షాద్ పరిపాలనా సంస్కరణలకు విశేష కృషి చేశారు. కస్టమ్స్, రైల్వేలు, వ్యవసాయ రంగాలలో ఆయన తీసుకున్న చర్యలు రాష్ట్ర ఖజానాను గణనీయంగా పెంచాయి. విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిన ఆయన, ఉస్మానియా విశ్వవిద్యాలయ స్థాపన, అభివృద్ధికి బలమైన మద్దతుదారుగా నిలిచారు. స్థానిక ప్రజల ప్రయోజనాలను కాపాడాలనే లక్ష్యంతో, ప్రభుత్వ ఉద్యోగాలలో హైదరాబాదీలకు ప్రాధాన్యతనిచ్చే ముల్కీ నిబంధనలను ఆయన గట్టిగా సమర్థించారు, ఇవి తరువాత హైదరాబాద్ పరిపాలనలో కీలక భాగంగా మారాయి. 1908లో సంభవించిన భయంకరమైన మూసీ నది వరదల సమయంలో, కిషన్ పర్షాద్ చూపిన ధైర్యం, కరుణ ఆయన్ని మూసీ వరద హీరోగా ప్రజల హృదయాల్లో నిలిపింది. ఆయన స్వయంగా మునిగిపోయిన ప్రాంతాలకు వెళ్లి, ప్రజలకు తక్షణ సహాయం అందించారు, ఆహారం, ఆశ్రయం కల్పించారు. పేదల రుణాలను రద్దు చేయడంతో పాటు, కూలీలకు ముందస్తు జీతాలు చెల్లించి వారిని ఆదుకున్నారు. ఈ చర్యలు ఆయనను నిజమైన ప్రజా నాయకుడిగా నిరూపించాయి.

### గంగా జమునా తెహజీబ్..

కిషన్ పర్షాద్ వ్యక్తిగత జీవితం కూడా దక్కన్ మిశ్రమ సంస్కృతికి అద్దం పట్టింది. హిందువు అయినప్పటికీ, ఆయనకు హిందూ, ముస్లిం భార్యలు ఉండేవారు, తన పిల్లలను వారి తల్లి మతం ప్రకారం పెంచడానికి అనుమతించారు. ఆయనకు మొత్తం ఏడుగురు భార్యలు అని చరిత్ర పుస్తకాలు చెబుతున్నాయి. అందులో ముగ్గురు హిందువులు కాగా, నలుగురు ముస్లిం మహిళలు ఉన్నారు. మత సామరస్యానికి ఆయన జీవితం ఒక అద్భుతమైన ఉదాహరణ. షాద్ అనే కలం పేరుతో ఆయన గొప్ప కవిగా కూడా ప్రసిద్ధి చెందారు. హైదరాబాద్ సమీపంలోని షాద్‌నగర్ పట్టణం ఆయన కలం పేరు మీదుగానే వచ్చిందని చెబుతారు. ఆయన రచనలు మతపరమైన విభేదాలను అధిగమించి మానవత్వం, ప్రేమ గురించి మాట్లాడాయి. కళలను, కళాకారులను పోషించిన కిషన్ పర్షాద్ నివాసం కిషన్ పర్షాద్ దియోడి కవులు, పండితులకు కేంద్రంగా ఉండేది.ఆయన దయాగుణానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. ఒకసారి తన రాజభవనంలోకి ప్రవేశించిన యాచకుడిని, కావలిదారులు అడ్డుకోగా, కిషన్ పర్షాద్ వారించి, ఆ యాచకుడిని గౌరవంగా తన ఖరీదైన సోఫాలో కూర్చోబెట్టారు. "దేవుడు ఏ రూపంలో మన ముందుకు వస్తాడో మనకు తెలియదు. ఎవరినీ తక్కువగా చూడకండి" అనే ఆయన మాటలు ఆయనలోని మానవతా దృక్పథాన్ని తెలియజేస్తాయి. నగర పర్యటనలకు వెళ్ళినప్పుడు తన బగ్గీలో నాణేల సంచులను ఉంచుకుని, పేదలకు దానం చేసేవారు. కిషన్ పర్షాద్ ఇంటి నుండి ఏ అవసరమైన వారైనా ఖాళీ చేతులతో వెళ్ళరనే నానుడి ఆయన దాతృత్వానికి నిదర్శనం. 1940లో ఆయన మరణించినప్పుడు, ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ "మొఘల్ సామ్రాజ్యం చివరి చిహ్నం వెళ్లిపోయింది" అని తీవ్ర దుఃఖంతో వ్యాఖ్యానించారు. నిజాం ఇక్కడ కేవలం ఒక వ్యక్తి గురించే కాకుండా, కిషన్ పర్షాద్‌లో ప్రతిబింబించిన ప్రాచీన సంస్కృతి, సౌజన్యం, కవితాత్మక స్వభావం, ఇండో–పర్షియన్ సాంస్కృతిక వారసత్వం గురించి మాట్లాడారు. షాద్‌నగర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ వారసత్వం, ఆయన దాతృత్వ కథలు, అల్వాల్‌లోని ఆయన కుటుంబ చిహ్నాల ద్వారా కిషన్ పర్షాద్ ముద్ర నేటికీ దక్కన్ మట్టిలో నిలిచి ఉంది. విభిన్న మతాలు, భాషల ప్రజలు కలిసి గౌరవంగా జీవించడమే ఒక సమాజ గొప్పతనమని ఆయన జీవితం నిరూపించింది.

### రెండు సార్లు ప్రధాన మంత్రిగా..

హైదరాబాద్ సంస్థాన చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన ప్రముఖ రాజనీతిజ్ఞుడు, కవి, సాహిత్యాభిమాని మహారాజా సర్ కిషన్ పెర్షాద్ బహదూర్. నిజాం పాలనలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన, హైదరాబాద్ రాజ్యానికి రెండు సార్లు ప్రధాన మంత్రిగా (దివాన్‌గా) పనిచేసి పరిపాలనా రంగంలో తనదైన ముద్ర వేశారు. రాజకీయ చాతుర్యం, సాంస్కృతిక అభిరుచి, ప్రజల పట్ల మమకారంతో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. కిషన్ పెర్షాద్ 1864 జనవరి 28న హైదరాబాద్‌లో జన్మించారు. ఆయన కుటుంబం నిజాం ఆస్థానంలో ప్రభావవంతమైన కుటుంబంగా పేరొందింది. చిన్న వయస్సులోనే పర్షియన్, ఉర్దూ, అరబిక్, సంస్కృతం వంటి భాషల్లో ప్రావీణ్యం సంపాదించారు. సాహిత్యం, సంగీతం, కళల పట్ల ఆయనకు అపారమైన ఆసక్తి ఉండేది. ఉర్దూ కవిగా కూడా ఆయన మంచి పేరు తెచ్చుకున్నారు.ఆరవ నిజాం మహబూబ్ అలీ ఖాన్ పాలనలో కిషన్ పెర్షాద్ రాజకీయంగా ఎదిగారు. పరిపాలనలో తన ప్రతిభను నిరూపించుకున్న ఆయనను 1901లో హైదరాబాద్ రాష్ట్ర ప్రధాన మంత్రిగా నియమించారు. 1912 వరకు ఈ పదవిలో కొనసాగిన ఆయన, పరిపాలనా సంస్కరణలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు చేపట్టారు. తర్వాత కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పాలనలో మరోసారి ఆయనకు ప్రధానమంత్రి బాధ్యతలు అప్పగించారు. 1926 నుంచి 1937 వరకు రెండోసారి దివాన్‌గా పనిచేసిన కిషన్ పెర్షాద్, రాష్ట్ర అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్య, మౌలిక సదుపాయాలు, నీటిపారుదల, ప్రజా సేవల విస్తరణకు ప్రాధాన్యత ఇచ్చారు.

### హీరో ఆఫ్ ది మూసీ ఫ్లడ్స్..

1908 సెప్టెంబర్ 28న హైదరాబాద్‌ను అతలాకుతలం చేసిన మూసీ నది మహా వరదలు నగర చరిత్రలోనే అత్యంత విషాదకర ఘటనగా నిలిచాయి. వేలాది మంది ప్రాణాలు కోల్పోగా, లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. ఆ సమయంలో హైదరాబాద్ రాష్ట్ర ప్రధాన మంత్రి (దివాన్)గా ఉన్న మహారాజా సర్ కిషన్ పెర్షాద్ సహాయక చర్యల్లో కీలక పాత్ర పోషించారు. వరదలు సంభవించిన వెంటనే కిషన్ పెర్షాద్ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి సహాయక చర్యలను వేగవంతం చేశారు. మృతదేహాల తొలగింపు, బాధితులకు ఆహారం, తాగునీరు, తాత్కాలిక ఆశ్రయాలు కల్పించడం వంటి పనులను సమన్వయం చేశారు. నగరంలోని పలు ప్రభుత్వ భవనాలు, ధర్మశాలలు, పాఠశాలలను వరద బాధితుల కోసం తెరవాలని ఆదేశించారు.కిషన్ పెర్షాద్ వ్యక్తిగతంగా కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. తన స్వంత నిధుల నుంచి విరాళాలు అందించడంతో పాటు ఇతర జాగీర్దారులు, ధనిక వర్గాలను కూడా విరాళాలు ఇవ్వాలని ప్రోత్సహించారు. ఆయన దాతృత్వం కారణంగా వేలాది మంది బాధితులకు అత్యవసర సాయం అందింది. ఈ విపత్తు అనంతరం నగరాన్ని భవిష్యత్తులో వరదల నుంచి రక్షించేందుకు శాశ్వత చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని కిషన్ పెర్షాద్ ప్రభుత్వం గుర్తించింది. నిజాం మహబూబ్ అలీ ఖాన్ ఆదేశాల మేరకు ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను హైదరాబాద్‌కు ఆహ్వానించారు. ఆయన సూచనల ఆధారంగా మూసీ నది వరద నియంత్రణ, నగర డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, జలాశయాల నిర్మాణంపై ప్రణాళికలు రూపొందించారు.




ఆంధ్రప్రదేశ్ త్వరలోనే దేశ బంగారు ఉత్పత్తి రంగంలో కీలక కేంద్రంగా మారబోతోంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో దేశంలోనే తొలి భారీ ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధమైంది. స్వాతంత్ర్యం తర్వాత ప్రైవేట్ రంగంలో ఏర్పాటు అవుతున్న అతిపెద్ద బంగారు గనిగా ఈ ప్రాజెక్టు ప్రత్యేక గుర్తింపు పొందుతోంది.భారతీయులకు బంగారంతో ఉన్న అనుబంధం నేటిది కాదు. శతాబ్దాలుగా పసిడి సంపదకు భారతదేశం పెద్ద మార్కెట్‌గా కొనసాగుతోంది. కానీ వినియోగంలో అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, బంగారం ఉత్పత్తిలో మాత్రం దేశం వెనుకబడి ఉంది. ప్రతి ఏడాది వందల టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంటూ విదేశీ మారక నిల్వలపై భారీ భారం మోస్తోంది. అలాంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు దేశ గోల్డ్ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో దేశంలోనే తొలి భారీ ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధమైంది.ఆంధ్రప్రదేశ్ త్వరలోనే దేశ బంగారు ఉత్పత్తి రంగంలో కీలక కేంద్రంగా మారబోతోంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో దేశంలోనే తొలి భారీ ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభానికి సిద్ధమైంది. స్వాతంత్ర్యం తర్వాత ప్రైవేట్ రంగంలో ఏర్పాటు అవుతున్న అతిపెద్ద బంగారు గనిగా ఈ ప్రాజెక్టు ప్రత్యేక గుర్తింపు పొందుతోంది.దాదాపు 598 హెక్టార్ల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 13.1 టన్నుల బంగారు నిల్వలు గుర్తించారు. ప్రస్తుతం సుమారు 13 వేల కిలోల బంగారం ఉన్నట్లు ధృవీకరించగా, మొత్తం లీజు ప్రాంతంలో 50 వేల కిలోల వరకు బంగారం ఉండే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. జూన్ నెల 24వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించనున్నారు.ఈ గనిలో ఓపెన్‌కాస్ట్ మైనింగ్ విధానంలో తవ్వకాలు చేపట్టనున్నారు. టన్ను మట్టిని శుద్ధి చేస్తే సగటున ఒక గ్రాము బంగారం లభించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఆధునిక క్రషింగ్, కార్బన్–ఇన్–లీచ్ టెక్నాలజీ ద్వారా ఖనిజాన్ని శుద్ధి చేసి బంగారాన్ని వెలికితీయనున్నారు.ప్రస్తుతం భారత్ ప్రతి ఏడాది 800 టన్నులకుపైగా బంగారాన్ని దిగుమతి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో జొన్నగిరి ప్రాజెక్టు దేశీయ బంగారం ఉత్పత్తికి కొత్త ఊపు ఇవ్వనుంది. ప్రారంభ దశలోనే ఏడాదికి 750 నుంచి 1000 కిలోల వరకు బంగారం ఉత్పత్తి చేసే సామర్థ్యం ఈ గనికి ఉందని అంచనా. రాబోయే 15 సంవత్సరాల పాటు ఉత్పత్తి కొనసాగనుంది.

జొన్నగిరి విజయంతో రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు గోల్డ్ బ్లాక్‌లను వేలానికి తీసుకురావాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. గోల్డ్ మైనింగ్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోని ప్రధాన గోల్డ్ మైనింగ్ హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఒకప్పుడు వజ్రాల గనులతో గుర్తింపు పొందిన రాయలసీమ.. ఇప్పుడు బంగారు గనులతో మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఆంధ్రప్రదేశ్ కేవలం పెట్టుబడుల రాష్ట్రంగానే కాదూ దేశ బంగారు భవిష్యత్తుకు దిక్సూచిగా నిలిచే అవకాశం కనిపిస్తోంది.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹13,85,000 | ₹15,08,100 |
| ముంబయి | ₹13,81,000 | ₹15,06,600 |
| న్యూఢిల్లీ | ₹13,82,500 | ₹15,08,100 |



# వ్యాపారం

## లక్షను 69 లక్షలు చేసిన కుబేర స్టాక్.. 5 ఏళ్లలోనే ఇన్వెస్టర్లకు బంపర్ లాభాలు..




లక్ష రూపాయిలు పెడితే.. ఏకంగా 69 లక్షల లాభం. ఐదేళ్లలోనే ఇన్వెస్టర్ల జాతకాన్ని మార్చేసిన కుబేర స్టాక్.. షేర్ మార్కెట్‌లో రైట్ టైమ్‌లో రైట్ స్టాక్ పడితే లైఫ్ ఎలా సెట్ అవుతుందో చెప్పడానికి ఈ హెల్త్‌కేర్ కంపెనీయే ఒక ఉదాహరణ. అప్పుల్లేని ఈ కంపెనీ లాభాల్లో ఎలా దూసుకుపోతుంది..? ఇన్వెస్టర్లకు ఎలాంటి లాభాలను ఇచ్చిందో తెలుసుకుందాం..

షేర్ మార్కెట్‌లో ఓపిక, సరైన స్టాక్ ఎంపిక ఉంటే ఎలాంటి అద్భుతాలు సృష్టించవచ్చో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనం. హెల్త్‌కేర్, ఐటీ సేవల రంగంలో దూసుకుపోతున్న వన్ గ్లోబల్ సర్వీస్ ప్రొవైడర్ షేరు పెట్టుబడిదారులపై కాసుల వర్షం కురిపించింది. గత ఐదేళ్ల కాలంలో ఈ స్టాక్ ఏకంగా 6,900 శాతం మెరుపు లాభాలను అందించి అసలైన మల్టీబ్యాగర్‌గా అవతరించింది. ఐదేళ్ల క్రితం.. అంటే జూన్ 2021 సమయంలో ఈ కంపెనీ షేరు ధర కేవలం రూ.9 నుంచి రూ.10 మధ్య వద్ద ట్రేడవుతుండేది. అప్పట్లో ఈ కంపెనీపై నమ్మకంతో ఒక పెట్టుబడిదారుడు రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి, వాటిని అలాగే ఉంచి ఉంటే.. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఆ ఇన్వెస్ట్‌మెంట్ విలువ ఏకంగా రూ.69 లక్షల పైగా ఉండేది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.1,427 కోట్లుగా ఉంది.

బలమైన ఫండమెంటల్స్.. అప్పుల్లేని కంపెనీ.. ఈ భారీ వృద్ధికి కేవలం మార్కెట్ సెంటిమెంట్ మాత్రమే కారణం కాదు కంపెనీ చూపించిన అద్భుతమైన ఆర్థిక ప్రదర్శనే దీనికి ముఖ్య కారణం. ఈ కంపెనీపై ప్రస్తుతం ఎలాంటి అప్పుల భారం లేదు. మార్కెట్ ఒడిదొడుకులను తట్టుకుని నిలబడటానికి ఇది పెద్ద సానుకూలాంశం. ఆర్థిక సంవత్సరం 2026 వార్షిక ఫలితాల ప్రకారం కంపెనీ మొత్తం ఆదాయం (ౡశ్ఖుశ్రీ =వజవఅబవ) 276% పెరిగి ఏకంగా ₹69.5 కోట్లకు చేరింది. ఇదే సమయంలో కంపెనీ నికర లాభం కూడా గత ఏడాది ఉన్న రూ.5.8 కోట్ల నుండి ఏకంగా రూ.22.1 కోట్లకు దూసుకెళ్లింది. గత ఏడాదిలో ప్రమోటర్ల వాటా 15.1 శాతంగా ఉండగా, కంపెనీ విలీన ప్రక్రియ తర్వాత కొత్త ప్రమోటర్ షేర్ల జారీతో అది ఇప్పుడు ఏకంగా 68.4 శాతానికి పెరిగింది. ప్రమోటర్లకు కంపెనీపై ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనం.

## బ్యాంక్ లాకర్‌లో ఉన్న మీ బంగారం పోతే.. నష్టపరిహారం వస్తుందా? రూల్స్ ఇవే



బ్యాంకు లాకర్‌లో బంగారం చోరీ అయితే, బ్యాంకు నిర్లక్ష్యం వల్ల నష్టం జరిగితే ఆర్బీఐ నిబంధనల ప్రకారం బ్యాంకు బాధ్యత వహించాలి. వార్షిక అద్దెకు 100 రెట్లు వరకు పరిహారం చెల్లించవచ్చు. ప్రకృతి వైపరీత్యాలకు బ్యాంకు బాధ్యత వహించదు. మీ వస్తువుల బిల్లులు, ఫొటోలు భద్రపరుచుకోవడం, నష్టం జరిగితే వెంటనే ఫిర్యాదు చేయడం అవసరం.

బ్యాంక్ లాకర్‌లలో భద్రపరిచిన బంగారం చోరీ అయిన ఘటనలు ఈ మధ్యకాలంలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ఖాతాదారుల్లో ఒక ప్రధాన సందేహం తలెత్తుతుంది. లాకర్‌లో ఉన్న బంగారం పోతే బ్యాంకు నష్టపరిహారం చెల్లిస్తుందా? లేదా? చెల్లిస్తే ఎంత ఇస్తుంది? అనే డౌట్లు ఉంటాయి. అయితే దీని గురించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిబంధనల్లో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి. ఆర్బీఐ లాకర్ నిబంధనల ప్రకారం.. లాకర్‌లో ఉంచిన వస్తువుల వివరాలను బ్యాంకులు సాధారణంగా నమోదు చేయవు. అందువల్ల లాకర్‌లో ఏమి ఉంచారో తెలుసుకునే బాధ్యత పూర్తిగా ఖాతాదారుదే. అయితే బ్యాంకు నిర్లక్ష్యం, ఉద్యోగుల మోసం, భద్రతా లోపాలు లేదా లాకర్ నిర్వహణలో వైఫల్యం కారణంగా ఆస్తులు పోయినట్లు నిర్ధారణ అయితే, బ్యాంకు బాధ్యత నుంచి తప్పించుకోలేదు.ఇలాంటి సందర్భాల్లో ఖాతాదారులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం, బ్యాంకు లాకర్ వార్షిక అద్దెకు 100 రెట్లు వరకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక లాకర్‌కు ఏడాదికి రూ.5,000 అద్దె ఉంటే, గరిష్టంగా రూ.5 లక్షల వరకు నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుంది. అయితే ప్రకృతి వైపరీత్యాలు, భూకంపాలు, వరదలు, అగ్నిప్రమాదాలు, యుద్ధ పరిస్థితులు లేదా ప్రభుత్వ ఆదేశాల వల్ల జరిగిన నష్టాలకు బ్యాంకులను బాధ్యులను చేయలేమని ఆర్బీఐ పేర్కొంది. కానీ అలాంటి పరిస్థితుల్లో కూడా తగిన భద్రతా చర్యలు తీసుకోకపోతే బాధ్యతపై విచారణ జరగవచ్చు.లాకర్‌లో విలువైన వస్తువులు ఉంచే వారు వాటి ఫొటోలు, బిల్లులు, స్వచ్ఛత ధ్రువపత్రాలు, అంచనా విలువ పత్రాలు వంటి ఆధారాలను భద్రంగా ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏదైనా నష్టం జరిగినప్పుడు ఇవి కీలక సాక్ష్యాలుగా ఉపయోగపడతాయి. లాకర్‌లోని వస్తువులు కనిపించకపోతే వెంటనే సంబంధిత బ్యాంకు శాఖకు ఫిర్యాదు చేయాలి. సమస్య పరిష్కారం కాకపోతే బ్యాంకు ఉన్నతాధికారులు, బ్యాంకింగ్ ఒంబుడ్స్‌మన్ లేదా వినియోగదారుల కోర్టును ఆశ్రయించే అవకాశం ఖాతాదారులకు ఉంటుంది. అందువల్ల లాకర్‌ను ఉపయోగించే ప్రతి ఒక్కరూ ఆర్బీఐ నిబంధనలను తెలుసుకొని జాగ్రత్తలు పాటించడం అవసరం.

# క్రీడలు

## అక్షర్ పటేల్‌పై వేటు.. పంత్ ఎంట్రీతో ఢిల్లీ క్యాపిటల్స్ సంచలన నిర్ణయం..



ఢిల్లీ క్యాపిటల్స్ తీసుకుంటున్న ఈ సరికొత్త నిర్ణయాలు ఐపీఎల్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కేఎల్ రాహుల్ సారథ్యం, రిషభ్ పంత్ రాకపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మరి ఈ భారీ మార్పులైనా ఢిల్లీ జట్టు తలరాతను మార్చి, రాబోయే సీజన్లో వారిని ఛాంపియన్లుగా నిలబెడతాయో లేదో చూడాలి. ఐపీఎల్ క్రికెట్ అభిమానులకు సరికొత్త షాక్ తగిలింది. వరుస వైఫల్యాలతో సతమతమవుతున్న ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రాబోయే సీజన్ కోసం ఒక పెను మార్పునకు శ్రీకారం చుట్టింది. అక్షర్ పటేల్‌ను సారథ్య బాధ్యతల నుంచి తప్పించి, టీమిండియా మేటి ఓపెనర్, అత్యంత అనుభవజ్ఞుడైన సీనియర్ ఆటగాడికి జట్టు పగ్గాలను అప్పగించేందుకు యాజమాన్యం అంతా సిద్ధం చేసింది.కేఎల్ రాహుల్‌కు ఢిల్లీ పగ్గాలు.. తెరపైకి క్రేజీ అప్‌డేట్!

టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం.. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు మేనేజ్‌మెంట్ క్లిష్ట సమయంలో అత్యంత వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. అక్షర్ పటేల్ స్థానంలో కర్ణాటక క్లాస్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాహుల్‌కు ఐపీఎల్‌లో కెప్టెన్‌గా అపారమైన అనుభవం ఉంది. గతంలో ఆయన పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లను విజయవంతంగా నడిపించారు. ఐపీఎల్‌లో మొత్తం 66 మ్యాచ్‌లకు సారథ్యం వహించిన రాహుల్.. అందులో 32 విజయాలు, 31 ఓటములను ఖాతాలో వేసుకున్నాడు. ఆయనకున్న ఈ అనుభవం ఢిల్లీ జట్టును మళ్లీ విజయాల బాట పట్టిస్తుందని యాజమాన్యం బలంగా నమ్ముతోంది.

రిషభ్ పంత్ రీ-ఎంట్రీ? లక్నోతో భారీ ట్రేడింగ్!

ఈ వార్తతో పాటు మరో భారీ ట్విస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ సారథి, అభిమానుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రిషభ్ పంత్‌ను ఎలాగైనా మళ్లీ జట్టులోకి తీసుకురావాలని ఢిల్లీ ఓనర్లు భావిస్తున్నారు. ఇందుకోసం లక్నో సూపర్ జెయింట్స్ యాజమాన్యంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అయితే పంత్‌ను తిరిగి దక్కించుకోవడం కోసం ఢిల్లీ జట్టు స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను లక్నోకు ట్రేడ్ (బదిలీ) చేయడానికి సిద్ధపడినట్లు తెలుస్తోంది. గత ఐపీఎల్ సీజన్లలో కుల్దీప్ ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతోనే ఈ కఠిన నిర్ణయానికి వచ్చినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

## అప్పుడే వచ్చేసిన ఐపీఎల్ 2027 షెడ్యూల్.. రెండు వారాలు ముందుకు జరపడానికి కారణం ఇదే




ఐపీఎల్ 2027 షెడ్యూల్‌పై బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది. టోర్నీ మార్చి 10 నుంచి మే 15 వరకు జరగనుంది. వర్షాలు, ఎండల ప్రభావం కారణంగా షెడ్యూల్ ముందుకు జరిపారు. అయితే మ్యాచ్‌ల సంఖ్య 74గానే కొనసాగుతుందని దేవజిత్ సైకియా స్పష్టం చేశారు.

ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే ఐపీఎల్ 20వ సీజన్ నిర్వహణపై ఒక క్లారిటీ వచ్చేసింది. వచ్చే ఏడాది జరగబోయే ఐపీఎల్ 2027 టోర్నమెంట్‌ను ఎప్పటికంటే చాలా ముందే ప్రారంభించాలని బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. గత కొన్ని నెలలుగా షెడ్యూల్ మారుతుందంటూ జరుగుతున్న ప్రచారానికి తెరదించుతూ, జూన్ 18 గురువారం నాడు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా సరికొత్త డేట్స్‌ను అధికారికంగా ప్రకటించారు. వచ్చే సీజన్ మార్చి 10 నుంచే ప్రారంభం కాబోతోందని ఆయన స్పష్టం చేశారు.

మార్చి 10 నుంచి మే 15 వరకు సరికొత్త విండో

న్యూస్ ఏజెన్సీ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. ఐపీఎల్ 2027 సీజన్ మార్చి 10న ప్రారంభమై మే 15 కల్లా ముగిసిపోతుందని వెల్లడించారు. అంటే ఈ మెగా లీగ్ మొత్తం 2 నెలల 7 రోజుల పాటు సాగనుంది. సాధారణంగా ప్రతి సంవత్సరం ఐపీఎల్ మార్చి చివరి వారంలో మొదలై మే చివరి వారంలో లేదా జూన్ మొదటి వారంలో ముగుస్తుంది. ఈ ఏడాది జరిగిన ఐపీఎల్ 2026 సీజన్ మార్చి 28 నుంచి ప్రారంభమై మే 31న ముగిసింది. అయితే వచ్చే ఏడాది మాత్రం ఈ పాత పద్ధతికి స్వస్తి పలికి, టోర్నీని రెండు వారాల ముందుకు జరుపుతున్నారు.

షెడ్యూల్ మార్చడానికి బలమైన కారణం ఇదే

ఐపీఎల్ విండోను మార్చడానికి గల వాతావరణ కారణాలను దేవజిత్ సైకియా సుదీర్ఘంగా వివరించారు. “ఈ ఏడాది ఐపీఎల్ మే చివరి వరకు సాగింది. అయితే మే 15 తర్వాత దేశంలోని పలు ప్రాంతాలలో ముందస్తు రుతుపవనాల వల్ల వర్షాలు కురిసే అవకాశం ఉంది, ఇది మ్యాచ్‌ల నిర్వహణకు ఆటంకం కలిగిస్తుంది. దీనికి తోడు మే నెలలో ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోతోంది. ఈ భయంకరమైన వేడి వల్ల మైదానంలో ఆడే ఆటగాళ్లతో పాటు, స్టేడియానికి వచ్చి మ్యాచ్‌లు చూసే ప్రేక్షకులకు కూడా తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. అభిమానుల నుంచి మాకు ఎన్నో ఫిర్యాదులు వచ్చాయి. అందుకే క్రీడాకారుల ఆరోగ్యం, ఫ్యాన్స్ సౌకర్యం కోసం టోర్నీని మే 15 కల్లా ముగించేలా మా జనరల్ మేనేజర్ గేమ్స్ డెవలప్‌మెంట్‌కు ఆదేశాలు ఇచ్చాను” అని సైకియా పేర్కొన్నారు.

మ్యాచ్‌ల సంఖ్య పెంపు ప్రతిపాదనను తోసిపుచ్చిన బోర్డు

షెడ్యూల్ మార్పుతో పాటు, ఐపీఎల్ లో మ్యాచ్‌ల సంఖ్యను పెంచుతారనే వార్తలను దేవజిత్ సైకియా పూర్తిగా కొట్టిపారేశారు. ప్రస్తుతం ఐపీఎల్ లో ప్రతి జట్టు 14 గ్రూప్ మ్యాచ్‌లు ఆడుతుండగా, హోమ్ అండ్ అవే పద్ధతిలో దీన్ని 18 మ్యాచ్‌లకు పెంచాలని, తద్వారా మొత్తం మ్యాచ్‌ల కౌంట్‌ను 74 నుంచి 94కి మార్చాలనే ప్రతిపాదన బోర్డు ముందుకు వచ్చింది. దీనిపై సైకియా స్పందిస్తూ.. “ఇప్పటికిప్పుడు మ్యాచ్‌ల సంఖ్యను పెంచే ఆలోచన లేదు. చాలా మంది దీనిపై అడుగుతున్నారు కానీ 94 మ్యాచ్‌ల నిర్వహణ ప్రస్తుతానికి జరగని పని. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చెప్పలేం కానీ, ఇప్పుడైతే 74 మ్యాచ్‌ల విధానమే కొనసాగుతుంది” అని తేల్చి చెప్పారు.

విదేశీ బోర్డుల బిజీ క్యాలెండర్ కూడా ఒక కారణమే

మ్యాచ్‌ల సంఖ్యను పెంచకపోవడం వెనుక అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్స్ కూడా ప్రధాన పాత్ర పోషించాయని బీసీసీఐ సెక్రటరీ తెలిపారు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా వంటి ప్రముఖ క్రికెట్ బోర్డుల ఆటగాళ్లు ఐపీఎల్ లో ఆడుతుంటారు. ఆయా దేశాలకు కూడా వారి వారి ద్వైపాక్షిక సిరీస్‌లు ఉంటాయి. ఒకవేళ ఐపీఎల్ మ్యాచ్‌లను పెంచితే టోర్నమెంట్ కాలపరిమితి పెరిగి, విదేశీ ఆటగాళ్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండటం కష్టమవుతుంది. అన్ని దేశాల ప్రయోజనాలను, ప్లేయర్ల బిజీ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకునే మ్యాచ్‌ల సంఖ్యను 74 వద్దే స్థిరంగా ఉంచినట్లు ఆయన స్పష్టం చేశారు.

# మూసీకి కొత్త జీవం..




మూసీ పునరుజ్జీవనకు కీలక అడుగు.. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్..!

హైదరాబాద్ మహానగర అభివృద్ధిలో కీలకంగా భావిస్తున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ శాఖ నుంచి అనుమతులు లభించాయి. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా బాపూఘాట్ వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో పనుల అమలుకు మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, భారత సైన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుహైదరాబాద్ మహానగర అభివృద్ధిలో కీలకంగా భావిస్తున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ శాఖ నుంచి అనుమతులు లభించాయి. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా బాపూఘాట్ వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో పనుల అమలుకు మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, భారత సైన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు అనుమతి లభించడం తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి విజన్ సాధనలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.మూసీ నది సమగ్ర పునరుజ్జీవనం, నదీ తీర ప్రాంతాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపడుతోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు సాంస్కృతిక, సామాజిక వనరుల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది.గాంధీ సరోవర్ ప్రాజెక్టు పూర్తయితే మూసీ నది పరిసర ప్రాంతాలు పర్యావరణపరంగా పునరుజ్జీవం పొందడమే కాకుండా ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రజా స్థలాలు, వినోద కేంద్రాలు, సాంస్కృతిక వేదికలు అందుబాటులోకి రానున్నాయి. అలాగే పర్యాటక రంగానికి కూడా ఇది కొత్త ఊపునిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మూసీ రివర్‌ఫ్రంట్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి ప్రజలకు మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఆధునిక సదుపాయాలు, పచ్చదనం, ప్రజా వినియోగానికి అనువైన మౌలిక వసతులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల్లో ఒకటైన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం నుంచి లభించిన ఈ సహకారం రాష్ట్ర అభివృద్ధికి మరింత బలాన్ని చేకూర్చనుంది. బాపూఘాట్‌లో గాంధీ సరోవర్ పనులు త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ మహానగరానికి మరో ప్రతిష్ఠాత్మక పర్యాటక, పర్యావరణ కేంద్రం అందుబాటులోకి రానుంది.

# 60 ఏళ్ల ఏజ్‌లో వృద్ధ జంట లవ్ మ్యారేజ్

## - లేటు వయసులో ఘాటు ప్రేమ!

ప్రేమ ఎప్పుడు, ఎవరి మధ్య పుడుతుందో కచ్చితంగా చెప్పలేం. అలాగే ప్రేమ పుట్టడానికి వయసుతోనూ సంబంధం లేదు. ఇదే విషయాన్ని నిరూపించింది మధ్యప్రదేశ్‌లోని షియోపుర్‌కు ఓ జంట. 60 ఏళ్ల వయసులో ఘన్‌శ్యామ్ మీనా అదే ఏజ్ ఉన్న మహిళను ప్రేమ వివాహం చేసుకున్నాడు. భార్య మరణంతో ఒంటరితనాన్ని భరించలేక మళ్లీ మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెట్టాడు. ఈ క్రమంలో ఆరు పదుల వయసున్న వృద్ధ జంట లవ్ స్టోరీ గురించి తెలుసుకుందాం పదండి.

### ఒంటరితనాన్ని తట్టుకోలేక!

షియోపుర్‌లోని ఛోటా ఖేడా గ్రామానికి చెందిన ఘన్‌శ్యామ్ మీనా వివాహం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఏళ్ల తరబడి ఒంటరి జీవితాన్ని గడిపిన ఆయనకు తన జీవితంలో మళ్లీ సంతోషాన్ని నింపే తోడు దొరికింది. భార్యను కోల్పోయిన తర్వాత ఒంటరితనంతో సతమతమవుతున్న ఘన్‌శ్యామ్ మీనాకు మళ్లీ ప్రేమ లభించింది. రాజస్థాన్‌లోని బారన్ జిల్లాకు చెందిన గౌరా బాయిని (60) ఘన్‌శ్యామ్ మీనా వివాహమాడాడు. ఈ వినూత్న జంట కలయిక ఇప్పుడు స్థానికంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

### భర్త మరణంతో కుంగిపోయిన గౌరా బాయి

ఘన్‌శ్యామ్ లాగే గౌరా బాయి కూడా జీవిత భాగస్వామిని కోల్పోయింది. గౌరా బాయి భర్త రాంపాల్ మీనా నాలుగేళ్ల క్రితం చనిపోయాడు. ఆయన మరణం గౌరా బాయి జీవితాన్ని అంధకారంలోకి నెట్టేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే అత్యంత క్లిష్టమైన దశకు చేర్చింది. సొంత కుటుంబీకులే ఆమెకు కనీస గౌరవం, మర్యాద ఇవ్వలేదు. కోడలి వేధింపులు, బంధువుల హేళనలు, నిరంతరం మనస్పర్థలు గౌరా బాయిని మానసికంగా కుంగదీశాయి. తన బాధలను వినేవారు ఎవరూ లేని పరిస్థితి ఏర్పడింది. సరిగ్గా ఆ సమయంలోనే ఆమెకు ఘన్‌శ్యామ్ పరిచయమయ్యాడు. దీంతో అతడిని వివాహం చేసుకుంది.

### తీవ్ర నిరాశలో ఘన్‌శ్యామ్

ఘన్‌శ్యామ్ మీనా కూడా తీవ్రమైన ఒంటరితనాన్ని అనుభవించాడు. ఆయనకు





కుటుంబం, ఇల్లు ఉన్నప్పటికీ భార్య మరణంతో కుంగిపోయాడు. జీవితంలోని ఈ దశలో తన మనసులోని భావాలను పంచుకోవడానికి ఘన్‌శ్యామ్ మీనాకు తోడు ఎవరూ లేకపోయారు. రోజులు గడుస్తున్న కొద్దీ అతడిలో ఒంటరితనం పెరుగుతూ వచ్చింది. దీంతో తీవ్ర నిరాశలో కూరుకుపోయాడు. మానసిక వేదనను అనుభవించాడు. అదే సమయంలో విధి మరోలా తలచింది.

### టీకొట్టు గౌరా బాయితో పరిచయం

సుమారు 15-20 రోజుల క్రితం రాజస్థాన్‌లోని రామ్‌గఢ్ మాతా ఆలయాన్ని ఘన్‌శ్యామ్ మీనా సందర్శించాడు. అక్కడ ఓ టీ కొట్టు వద్ద గౌరా బాయిని కలిశాడు. ఇద్దరూ ఒకే రకమైన బాధను (ఒంటరితనాన్ని) అనుభవిస్తుండటంతో ఒకరిని ఒకరు ఓదార్చుకున్నారు. అప్పుడే వారి మధ్య మాటలు కలిశాయి. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. దీంతో ఒకరికొకరు జీవితంలో తోడుగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో వివాహబంధంతో ఒక్కటయ్యారు. ఘన్‌శ్యామ్ జీవితంలోకి గౌరా బాయి రావడం పరస్పర గౌరవం, ఆత్మీయత, జీవిత చరమాంకంలో కొత్త ఆశలకు ప్రతీక అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ప్రేమ, తోడు, వివాహం అనేవి కేవలం యువతకు మాత్రమే పరిమితమని సమాజం తరచుగా భావిస్తుంటుంది. అయితే, జీవితంలో ఏ దశలోనైనా మనిషికి తోడు అవసరమవ్వవచ్చని ఘన్‌శ్యామ్, గౌరా బాయి నిరూపించారు. వయసుతో సంబంధం లేకుండా గౌరవం, మద్దతు, తోడు కోసం ఉండే కోరిక ఎప్పటికీ తగ్గదని రుజువు చేశారు.

### 70 ఏళ్ల వరుడు- 35 ఏళ్ల వధువుకు పెళ్లి

గతంలో ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పుర్‌కు చెందిన ఓ వృద్ధుడు లేటు వయసులో ఘాటు ప్రేమలో పడ్డాడు. 70 ఏళ్ల దాదూరామ్ గంధర్వ 35 ఏళ్ల మహిళను ప్రేమ వివాహం చేసుకున్నాడు. స్థానిక శివాలయంలో ఆచారాల ప్రకారం ఈ జంట ఒక్కటైంది. స్థానికులు వీరి వివాహానికి సాక్షులుగా నిలిచారు. సంగీత, నృత్యాలతో స్వాగతించారు. ఈ వేడుకలో నవవధువు పక్కన నిలబడి మీసం తిప్పిన వృద్ధుడి వీడియో వైరల్ అయ్యింది.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.